**అందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని ఆరోపించారు. ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

**భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి: కేటీఆర్**

ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని అన్నారు.

సూర్యాపేట | మంగళవారం | 24-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 2314 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## అల్లు అర్జున్ వ్యవహారంపై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

● ఎవరూ మాట్లాడవద్దంటూ మంత్రులకు, పార్టీ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

● మీడియా సమావేశాలు, టీవీ చర్చల్లో మాట్లాడకూడదని స్పష్టీకరణ
● పార్టీ నేతలు మాట్లాడకుండా చూడాలని పీసీసీకి సూచన
● నేడు విచారణ నేపథ్యంలో లీగల్ టీంతో అల్లు అర్జున్ భేటీ



హైదరాబాద్,డిసెంబర్23,(నిజం చెపుతాం) సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అల్లు అర్జున్ వ్యవహారంలో ఎవరూ ఏమీ మాట్లాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మీడియా సమావేశాలు, టీవీ చర్చల్లో కూడా అల్లు అర్జున్ వ్యవహారంపై పార్టీకి చెందిన నేతలు ఎవరూ మాట్లాడవద్దన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు మాట్లాడకుండా చూడాలని తెలంగాణ పీసీసీకి సీఎం స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

**లీగల్ టీంతో భేటీ అయిన అల్లు అర్జున్....**

**అల్లు అర్జున్ తన లీగల్ టీంతో భేటీ అయ్యారు. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి విచారణ జరిపేందుకు చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌కు నోటీసులు జారీ చేశారు. నేడు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ రేపు పోలీసుల విచారణకు సంబంధించి లీగల్ ఒపీనియన్స్ తీసుకుంటున్నారు.**

## మహిళలను కోటీశ్వరులుగా తయారు చేస్తాం..

ఇదే ప్రజాప్రభుత్వం లక్ష్యం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

● ప్రతి మహిళలు మహలక్ష్మీగా గౌరవిస్తాం
● మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీటం
● మహిళా శక్తి బజారును ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు
● ఈ ఏడాది డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు రూ.20 వేల కోట్ల రుణాలు
● వడ్డీ లేకుండా లక్ష కోట్ల రూపాయల రుణాలు
● సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటులో ప్రజా ప్రభుత్వం
● తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది



హైదరాబాద్,డిసెంబర్23,(నిజం చెపుతాం) ప్రతి మహిళలు మహలక్ష్మీగా గౌరవిస్తామని వారిని కోటీశ్వరులుగా తయారు చేస్తామని ఇదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున శిల్పారామం దగ్గర డ్వాక్రా మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన మహిళా శక్తి బజారును ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించామన్నారు హైదరాబాద్ లోని మాదాపూర్ దస్పల్లా హెరిటల్లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా 31వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు.ఈ ఏడాది డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు రూ.20 వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇప్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో వడ్డీ లేకుండా లక్ష కోట్ల రూపాయల రుణాలను మహిళలకు ఇచ్చి కోటీశ్వరులుగా తయారు చేస్తామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్రంలోని 119 అసెంబ్లీ 'నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని ప్రభుత్వం మహిళలకు ఇస్తుందన్నారు. పెట్టుబడికి బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తుందని వెల్లడించారు. అంబానీ, అదానీలనే కాకుండా సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటులో ప్రజా ప్రభుత్వం మహిళలను భాగస్వామ్యం చేసిందన్నారు.మహిళలు సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తుందని డిప్యూటీ సీఎ తెలిపారు. వారు ఉత్పత్తి చేసిన విద్యుత్తును గ్రిడ్ ద్వారా కొనుగోలు చేసి వారికి ప్రతి నెల బిల్లులను చెల్లిస్తుందన్నారు. కోటి మంది. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు కోటి మందికి పైగా మహిళలు ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో మహిళల ఆలోచనలో మార్పు వచ్చిందని.. ప్రపంచంలో ఉండే అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆలోచిస్తున్నారన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాల్ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు. అదే విధంగా బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ అవార్డులను మహిళలకు అందజేశారు.

## 30న తెలంగాణ కేబినెట్ సమావేశం...

● సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
● ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి
● రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశం



హైదరాబాద్,డిసెంబర్23,(నిజం చెపుతాం) ఈ డిసెంబర్ 30న తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

**స్వయం సహాయక బృందాలకు శుభవార్త...**

స్వయం సహాయక బృందాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి కోసం తొలి విడతలో 231 ఎకరాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. స్వయం సహాయక బృందాలకు ఉపాధి కల్పన, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వడంపై సీఎస్ ఈరోజు సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు ఆలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు.

## షేక్ హసీనాను అప్పగించండి....

● భారత్‌కు బంగ్లాదేశ్ లేఖ



న్యూఢిల్లీ,డిసెంబర్23,(నిజం చెపుతాం) మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ రాసింది. షేక్ హసీనాను అప్పగించాలని కోరుతూ రాసిన లేఖను బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఉన్న భారత దౌత్య కార్యాలయంలో అందించినట్టు బంగ్లాదేశ్ హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ వెల్లడించారు.

## ర్యాష్ డ్రైవింగ్కి మరో యువతి బలి..




హైదరాబాద్,డిసెంబర్23,(నిజం చెపుతాం) ఓ యువకుడి నిర్లక్ష్యపు డ్రైవింగ్తో మరో యువతి బలి అయింది. ర్యాష్ డ్రైవింగ్ ఓ ప్రాణాన్ని మింగేసింది. హైదరాబాద్లోని రాయదుర్గం పరిధిలో ఈరోజు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బీటెక్ స్టూడెంట్ శివాని (21) అక్కడికక్కడే మృతి చెందింది. బైక్ పై వెళ్తుండగా స్కోడా కారు అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న యువకుడు వెంకట్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా వెనుకాల కూర్చున్న శివాని చనిపోయింది.మృతురాలు శివాని గండిపేట సీబీఐటీ లో ఇంజినీరింగ్ చదువుతుంది. కాగా ప్రమాదం చేసిన కారును పోలీసులు కనుగొన్నారు. స్కోడా కారుతో ర్యాష్ డ్రైవింగ్ చేసిన యువకుడు యెద్లపాటి శ్రీ కలశ్ (19) గా పోలీసులు గుర్తించారు.




## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్లు

● మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టులో పిటిషన్

హైదరాబాద్,డిసెంబర్23,(నిజం చెపుతాం) మేడిగడ్డ నిర్మాణానికి సంబంధించిన కేసులో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ గతంలో భూపాలపల్లి కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది.దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గత జులై 10న కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని వారు తాజాగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు.

## ఏపీకి తొలగని వాన ముప్పు...

- భారీ వర్షాలు కురుస్తాయన్న ఏపీఎస్డీఎంఏ

● ప్రత్యేక అలర్ట్ జారీ



డిసెంబర్23,(నిజం చెపుతాం) నైరుతి బంగాళాఖాతం, పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు తీరాలకు అత్యంత చేరువలో అల్పపీడనం కొనసాగుతోందని ఐఎండీ అమరావతి విభాగం వెల్లడించింది. ఈ అల్పపీడనం రేపు (డిసెంబరు 24) కూడా నైరుతి బంగాళాఖాతంలోనే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

## అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు

● సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నోటీసులు
● ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్న అల్లు అర్జున్



హైదరాబాద్,డిసెంబర్23,(నిజం చెపుతాం) ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్‌కు హైదరాబాద్‌లోని చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె తనయుడు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## ప్రశ్నిస్తే చాలు రేవంత్ రెడ్డి పగబడుతున్నారు

● కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందన్న హరీశ్ రావు



హైదరాబాద్,డిసెంబర్23,(నిజం చెపుతాం) ప్రభుత్వాన్ని ఎవరైనా అడిగినా... ప్రశ్నించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు, అన్ని మతాలకు అన్యాయం చేశాడని విమర్శించారు. కేసీఆర్ ఉండగా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించామన్నారు. ఈ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ అబద్ధాలేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగిన వాళ్ళను బెదరగొడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎంగా... హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడన్నారు. ఏడాదిలో తొమ్మిది మతకల్లోలాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేశారని ధ్వజమెత్తారు..నమ్మి ఓటేసిన ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని ఎద్దేవా చేశారు.

## పులివెందులలో పర్యటించనున్న జగన్

25న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొననున్న వైసీపీ అధినేత



అమరావతి,డిసెంబర్23,(నిజం చెపుతాం) వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులలో పర్యటించనున్నారు. నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఆయన పులివెందులలో పర్యటించబోతున్నారు. జగన్ పులివెందుల షెడ్యూల్ ను వైసీపీ ప్రకటించింది. 25వ తేదీన సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో జగన్ పాల్గొంటారు.

# గుగులోత్ దూప్ సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే...



తుర్కపల్లి, డిసెంబర్ 23(నిజం చెపుతాం) : మండలం లోని వెలుపల్లి గ్రామ పరిధిలోని జంగారెడ్డి కుంట తండాలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గుగులోత్ దూప్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమని నిర్వహించారు. ఈ సందర్భంగా దూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఒక కళ ఉంటుంది అదే సొంత ఇల్లు నిర్మించుకోవాలని కానీ ఆర్థిక పరిస్థితి ల వలన ఆ కళ నెరవేరాక నిరాశలో ఉంటారు. కాబట్టి ప్రతి పేద వాడి కళ నెరవేర్చటం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడి కళ నెరవేర్చటం కోసం ఇందిరమ్మ ఇండ్లు తీసుకు వచ్చిందని అన్నారు. ఈ సర్వే పూర్తి అవగానే అర్హులందరికి ఇండ్లు అందనునయని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ సెక్రెటరీ రాంచందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వఖిల్ నాయక్, లింగ నాయక్, గోవింద్ నాయక్, రాజా నాయక్, రవి నాయక్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- ఉప్పల లింగస్వామి**
**- మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా**





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 23,(నిజంచెవుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో మొగుదాల గాలయ్య ఇంటి నుండి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు సిసి రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా.అనంతరం ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బల్గూరి శివ,మొగుదాల యాదగిరి గౌడ్,ఉష్కాగుల సాయిబాబా,బద్దుల యాదగిరి యాదవ్, అబ్బనగొని వంశీ యాదవ్,ఉష్కాగుల గిరి గౌడ్,కడారి రమేష్ యాదవ్,దవుల నరసింహ,ఉష్కాగుల నరేష్ తదితరులు,పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయండి

**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**



మిర్యాలగూడ డిసెంబర్ 23 (నిజం న్యూస్)పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఈరోజు మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ అందించలేకపోవడంతో నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్సులు పూర్తి అయిన విద్యార్థులు సర్టిఫికెట్స్ కోసం వెళితే ఫీజులు మొత్తం చెల్లిస్తేనే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు ఖరాఖండిగా చెపుతున్నాయని లింగంగౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పూర్తి ఫీజులు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. కాలేజీ యాజమాన్యాలు కూడా పూర్తి ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి ఇస్థామని హాల్ టికెట్లు ఆపడం సరికాదు. ఈ కార్యక్రమంలో రమేశ్ టిల్లు పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకలు...



**- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ డిఎస్పి రాజశేఖర్ రాజు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**

మిర్యాలగూడ డిసెంబర్ 23 (నిజం న్యూస్)మిర్యాలగూడ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తర్వాత కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, క్రీస్తు జన్మదినం ప్రేమ, శాంతి, సేవకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ రాష్ట్ర దిశగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడంతో పాటు ప్రేమతో విందు ఏర్పాటు చేసి ప్రభువు ఆశీస్సులు అందరికీ చేరేలా చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ వేడుకలో చైర్మన్, డీఎస్పీ, ఎమ్మార్వో, ఇతర అధికారులు, ధైవజనులు, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా కలెక్టరేట్ లో త్రిబుల్ ఆర్ భూ బాధితుల ధర్నా...

**- త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సంఘం కన్వినర్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**




చౌటుప్పల్,డిసెంబర్ 23(నిజం చెపుతాం):చౌటుప్పల్, వలిగొండ,భువనగిరి త్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులు త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర తమకు న్యాయం చేయాలని ధర్నా చేసి,జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంను సమర్పించారు.ఈ సందర్భంగా భూనిర్వాసితులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులు సచ్చి బతుకుతున్న శవాలతో సమానం అని, దక్షిణ ప్రాంతంలో అభివృద్ధి కోసం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ఓఆర్ఆర్ ఔటర్ రింగ్ రోడ్, హైదరాబాద్) నుండి 40 కిలోమీటర్ల వరకు తీసుకుంటున్నారని,కానీ ఉత్తరం వైపు చౌటుప్పల్ లో ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్ల వద్ద త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ తీసుకున్నారు అని అన్నారు.రాష్ట్రంలో దక్షిణ భాగాన అన్ని హైవేలు ఓఆర్ఆర్ నుండి 40కిలోమీటర్లు పొడిగించబడ్డాయి, కానీ ఉత్తర భాగం మాత్రమే 28కిలోమీటర్ల వరకు పొడిగించబడింది. దీనివలన చౌటుప్పల్, భువనగిరి మునిసిపాలిటీలు మూడు భాగాలుగా విభజింపబడుతున్నదనీ,చౌటుప్పల్ దగ్గర గతంలో 2017 సంవత్సరంలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని దివిస్ లేబరేటరీ కంపెనీ బయట నుంచి సర్వే చేసినారు.కానీ ఇప్పుడు దివిస్,శ్రీని లేబరేటరీ కంపెనీల ఒత్తిడి వలన త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను చౌటుప్పల్ పట్టణం నుండి వేస్తున్నారు అని అన్నారు.భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణలో కోల్పోతున్న భూనిర్వాసితులలో 80% రైతులు నుండి అంగీకార పత్రం తీసుకోవాలి.భూ నిర్వాసిత రైతులతో కలెక్టర్,ఆర్డిఓ,ఎమ్మార్వో గార్లు మాట్లాడి వాళ్ళకేం కావాలో అడిగి తెలుసుకుని 80 శాతం మంది రైతులను ఒప్పించి భూమి తీసుకోవాలి. కానీ ఈ చట్టాన్నికి తూట్లు పొడుస్తూ రైతులనుండి అన్యాయంగా భూములను గుంజుకోవాలని చూస్తున్నారు.చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ రేట్ కి రెండింతలు మున్సిపాలిటీలలో, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్ల పరిహారం ఇచ్చి తీసుకుపోవాలి. కానీ మీరు ఈరోజు రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ని మార్కెట్ వాల్యూ అని చెప్పి భూ సేకరణ చట్టం 2013 కి తూట్లు పొడుస్తున్నారు.మూడు పంటలు పండే పచ్చటి వ్యవసాయ భూములు, మునిసిపాలిటీలలో మరియు హెచ్ఎండీఏ పరిధిలోని ప్లాట్లను నేషనల్ హైవేల కోసం తీసుకోవడం చట్ట విరుద్ధం. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ఔటర్ రింగ్ రోడ్డు నుండి 40 కిలోమీటర్ల కి మార్చితే మున్సిపాలిటీలు విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయి. మరియు నష్టపరిహారం కూడా తగ్గుతుంది.కాబట్టి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ మార్చాలి.ఇప్పటికే చౌటుప్పల్ మున్సిపల్ రూరల్ ప్రాంత రైతులు నేషనల్ హైవేలు,విద్యుత్తు లైన్ల కోసం,నీటి కాలువల కోసం తమ భూములను కోల్పోయారు. ఇప్పుడు ఉన్న కాస్త భూమిని కోల్పోతే రైతులు తమ జీవనోపాధి కోల్పోయి బిచ్చమెత్తుకునే పరిస్థితి ఏర్పడుతుంది.చౌటుప్పల్, భువనగిరి మున్సిపాలిటీ,రూరల్ మరియు వలిగొండ మండల మున్సిపాలిటీలు/రూరల్ లలోని భూముల బహిరంగ మార్కెట్ ధర ఎకరానికి 1-5 కోట్లు/ ప్లాట్లు గజానికి 20000 వేలు ఉంటే ప్రభుత్వం కేవలం 10% నష్ట పరిహారం ఇస్తామంటుంది.ఈ విషయాలని జిల్లా కలెక్టర్ పరిగణలోకి తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.అంతే కాకుండా భువనగిరి ఎమ్మెల్యే కంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గార్లతో ట్రిపుల్ ఆర్ బాధితులను సమావేశపరిచి రైతుల సమస్యలు తెలుసుకుని త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని 40 కిలోమీటర్లకు మార్చాలని, లేనియెడల బాధిత రైతులకు భూమికి



భూమి గానీ మార్కెట్ వేల్యూ ప్రకారము నష్టపరిహారము, నిర్వాసితులకు ఉపాధి వచ్చు విధంగా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి రవీందర్ కుమార్, భూనిర్వాసితులు దబ్బేటి రాములు గౌడ్,అవిశెట్టి పాండు యాదవ్,సందగల్ల మల్లేష్ గౌడ్,జాల శ్రీశైలం యాదవ్,జాల నరసింహ, అంజయ్య,రాములు, జాల పార్వతమ్మ యాదవ్,బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి,వల్లూరి భోగయ్య,దశరధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్,డిసెంబర్ 23(నిజం చెపుతాం): భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు)సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను స్థానిక బస్టాండ్ కూడలిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,బూరుగు కృష్ణారెడ్డి శ్రీనివాస్ చారి,గోశిక కరుణాకర్,రాగిరి కృష్ణయ్య లు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మనుధర్మ శాస్త్రం నుంచి పరిపాలించినటువంటి పరిపాలనను అంతం అందించే విధంగా బడుగు బలహీన వర్గాలు అందరికీ రాజకీయ ఫలాలను విద్యా వైద్యం అన్ని రంగాలలో అందే విధంగా మన భారత రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా కించపరిచేటట్టు మాట్లాడడం అమానుశమని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమిత్ షాను కేంద్ర క్యాబినెట్ నుండి సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బత్తుల దాసు,బోయ యాదయ్య,తోర్పునురి మల్లేశం,భావండ్లపల్లి స్వామి,బాతరాజు దశరథ,చికూరి ఈదయ్య,సప్పిడి శ్రీనివాసరెడ్డి,తడక మోహన్,చింతకింది పాండు,చిరంజీవి, బత్తుల రమేష్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తీగుల్ల శ్రీనివాస్,నరేష్, స్వామి,ఆదిమూలం నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ...

**- విదేశాలలో స్థిరపడ్డా గాని మా కుమారులు హిందూ ధర్మం కోసం కృషి చేస్తున్నారు**

చౌటుప్పల్,డిసెంబర్ 23(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణనను మరియు సాయంత్రం అల్పాహారం గోశిక వెంకటేశం-గాయత్రి గార్ల కుమారులు గోశిక శరత్-ప్రియాంక, దంపతులు మరియుకుమారులు గోశిక యశ్వంత్,రాకేష్, వినీత్,మనుమడు శ్రీహన్ యూఎస్ఏ గార్లు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ దాత గోశిక గాయత్రి-వెంకటేశం మాట్లాడుతూ..మా కుమారులు అందరూ విదేశాలలో స్థిరపడ్డారు.కానీ హిందూ ధర్మం కోసం హిందూ ఆచారాలు పాటిస్తూ ప్రతి సంవత్సరం అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేస్తున్నామన్నారు.ఈ విశ్వంలో



హిందూ ధర్మాన్ని మించిన ధర్మం మరొకటి లేదు. భరత ఖండంలో భారతదేశంలో ఉన్న పార్టీలు హిందూ ధర్మాన్ని కాపాడి ఏ ఒక్కరూ నాకెందుకులే అనుకుంటే హిందూ ధర్మం కాపాడడం సాధ్యం కాదన్నారు. ప్రజలు అందరు ఒకరికి ఒకరు హిందూ ధర్మాన్ని కాపాడాలని సంకల్పంతో ముందుకు తీసుకెళ్లి హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి మరియు గురు స్వాములు సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,బోరెం రాజశేఖర్ రెడ్డి,కుంటల శశికాంత్, పల్సం రాజేష్ గౌడ్, కొలను స్వామిదాస్, పాశం కృష్ణ,చోల్లేటి పాండురంగచారి,గంట నాగరాజు పాశం సాయికిరణ్, గుండెబోయిన అంజయ్య యాదవ్,పాలమాకుల అశోక్,బొడ్డు రాజేందర్ రెడ్డి,అప్పాడు శ్రీనివాస్, తూర్పాటి వెంకటేష్, కోక్క సైదులు గౌడ్, బొబ్బిళ్ళ సామ్రాట్ ముదిరాజ్,బొంగు బాబు గౌడ్,ప్రసాదం అనిల్,చెరుకుపల్లి వేణుమాధవ్ రెడ్డి,కౌశిక్ రెడ్డి,సుక్క రాంచరణ్,తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# జే.ఎం.జే పాఠశాలలో ఘనంగా పెరెంట్స్ డే...









ఆలేరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు ఘనంగా పెరెంట్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి, కరస్పాండెంట్ సిస్టర్ అనీస్ మరియు కవి,విద్యావేత్త డాక్టర్.తిరునగరి శ్రీనివాస్ లు హాజరయ్యారు.ఈ సంధర్బంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్.జయా భార్గవి వారికి బ్యాడ్జీ ని పెట్టి మార్చ్ పాస్ట్ చేస్తూ ఘనంగా ఆహ్వానించారు.తదనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వెల్కమ్ డ్యాన్స్ నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ ర్యాంకులు పొందిన వారికి షీల్డ్ లు మరియు సర్టిఫికెట్లు లను అందజేశారు.అలాగే శనివారం నాడు తల్లి దండ్రులకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.పెరెంట్స్ డే సంధర్బంగా ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ విద్యార్థుల కోసం తల్లి దండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారు.కానీ ఉపాధ్యాయులు చెప్పినటువంటి విషయాలు ఇంటికి రాగానే మరల చదివించాలని,సెల్ ఫోన్ ల ద్వారా ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు ఉన్నాయని.తలవంచి నన్ను చూస్తే తలెత్తుకొని చూసేలా పుస్తకం చేస్తానంటూందని,తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని సెల్ ఫోన్ లాంటివి ఇవ్వద్దని,ఇంటికి రాగానే పిల్లల డైరీనీ చెక్ చేసి హోంవర్క్ లు రీడింగ్ వర్క్ లాంటివి చేయించాలని,తల్లిదండ్రులుగా తమ వంతు బాధ్యతని నిర్వహించాలని వారికి సూచించారు.ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ కి దూరంగా ఉండాలని బాగా చదివి పాఠశాలకు ఆలేరు మండలానికి జిల్లా కు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దాసరి స్వప్న కుటుంబానికి ఆర్థిక సహాయం

## - బీజేపీ నేతల పరామర్శ



మిర్యాలగూడ డిసెంబర్ 23 (నిజం న్యూస్)మిర్యాలగూడ, 35వ వార్డు గాంధీనగర్ లో దాసరి స్వప్న గారి నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో ఇల్లు పూర్తిగా దగ్ధమై, కుటుంబ సభ్యులు కనీస అవసరాల కోసం కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పట్టణ కార్యదర్శి శివ, సభ్యత్వ నమోత్రాము కంచుకొమ్ముల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు మూలా రాజిరెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, శక్తి కేంద్ర ఇన్చార్జి పాత కోటి సైదులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని దాసరి స్వప్న గారిని పరామర్శించారు. హనుమంత్ రెడ్డి గారు దాసరి స్వప్న కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందించి, భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సంఘటన బాధిత కుటుంబాన్ని తీవ్ర మనోభావానికి గురిచేసింది. పార్టీ తరపున వారికి భరోసా ఇవ్వడంతో పాటు భవిష్యత్తులో సహాయం అందిస్తామని ఆశ్వాసించారు.

# ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## - విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.
## - ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్.

ఆలేరు డిసెంబర్ 23 (నిజం చెపుతాం)ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ పిలుపులో బాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ మండల కేంద్రంలో ఆలేరు మండల శారజిపేట,టంగుటూరు,కొల్లూరు గ్రామలలో మరియు పట్టణ కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రాష్ట్రం లో గురుకులాల్లో,ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి చనిపోతూ ఉంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్రం లో వరుస ఘటనలతో విద్యార్థులను భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలు పోతున్నాయని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న విద్యా శాఖ కు మంత్రి నీ నియమించక పోవడం దారుణమని అన్నారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ప్రస్తుత ధరలకు అనుగుణంగా నిధులు పెంచాలని,పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని,హాస్టల్లో ఆశ్రమ పాఠశాలలకు కూరగాయలు ఇతర సరుకులను టెండర్లు పిలవడంలో లోప భూయిష్టమైన విధానాల వల్ల తక్కువ ధరకే కొనుగోలు చేసి నాసిరకం సరుకులు కూరగాయలు హాస్టళ్లకు సరఫరా అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి విద్యార్థుల మృతికి కారణమయిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వెంటనే రాష్ట్రం లో ఉన్న అన్ని గురుకుల,ఆశ్రమ హాస్టల్స్ లో ఎంక్వరికి పంపివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఎఫ్ మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులు,సహాయకార్యాధర్శి కందుల నాగరాజు,కాముని ప్రణయ్,చింతకింది మల్లికార్జున్,సభ్యులు కంతి రాజ్



కుమార్,కే.కర్ణకార్,ఏ.మధు.పి.ప్రదీప్,జే.సందీప్, పి.కిషోర్.ఏ.వంశి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద చేనేత కుటుంబానికి బాసటగా నిలిచిన చిన్న కొండూరు పద్మశాలియులు



చౌటుప్పల్,డిసెంబర్ 23(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం చేనేత కుటుంబానికి చెందిన గడ్డం యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. నిరుపేద అయిన అతని కుటుంబానికి చిన్నకొండూర్ పద్మశాలి నాయకులు బాసటగా నిలిచి 25000/-వేల రూపాయలు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి అందజేశారు. అలాగే దోర్నాల శ్రీనివాస్ 50 కిలోల బియ్యం,దోర్నాల కిష్టయ్య 25 కిలోల బియ్యం,గడ్డం సత్యమూర్తి 25 కిలోల బియ్యం,దోర్నాల గజేందర్ 25 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘ నాయకులు దోర్నాల సత్తయ్య, బిక్షపతి, సోమయ్య,జంగయ్య, భాస్కర్ శ్రీనివాస్, రవీందర్,శ్రీను, నారాయణ,గజేందర్, రాము,నరేష్ గడ్డం శ్రీను,మల్లేష్,చిలువేరు కృష్ణస్వామి, శివకుమార్,గంజి స్వామి తదితరులు పాల్గొన్నారు

# టీజేయు ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టు యూసుఫ్ కు ఘన సన్మానం



రాజాపేట,డిసెంబర్23(నిజంచెపుతాం) తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఆదివారం ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుస్వీకరించిన ఏబీ న్యూస్ జిల్లా స్టాపర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ యూసుఫ్ ను సోమవారం రాజపేట మండల కేంద్రంలో రాజాపేట మండల టీజేయు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మీస వెంకటేశం, కార్యదర్శి బూడిది నరేష్, కొండం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమంలో పాల్గొన్న డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు డిసెంబర్ 23 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో భాగంగా క్రిస్మస్ ప్రేమ విందు కు ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి నల్గొండ జిల్లా %ణజజదీ% చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవ సోదర,సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి,మునుగోడు తహశీల్దార్ నరేందర్, ఇంచార్జీ ఎంపీడీవో విజయ్ భాస్కర్, పాస్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు...

# మోర్తాల నర్సింహారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు



మిర్యాలగూడ డిసెంబర్ 23 (నిజం న్యూస్) మిర్యాలగూడ శాసనసభ్యులు బట్టుల లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో దిలావర్ పూర్ గ్రామానికి చెందిన మోర్తాల నర్సింహారెడ్డి గారి కుటుంబానికి 41,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల నాయకులు నాగు నాయక్, రామ్ పత్త నాయక్, ధీరావత్ రవితేజ, సిద్దు నాయక్ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి వారి సమర్పణతో చెక్కు లబ్దిదారుకు అందించబడింది. బాధిత కుటుంబానికి నిత్యం సహాయంగా ఉండేందుకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు. మరింత వివరాలకు, స్థానిక నేతలు మాట్లాడుతూ ఈ సహాయాన్ని అర్హత గల వారికి సమయానికి అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు.

# ఎమ్మార్వో కార్యాలయం స్వీపర్స్ కి ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి...

## - కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 23(నిజం చెపుతాం)ప్రభుత్వ తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలలో పనిచేస్తున్న స్వీపర్స్ కి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో కలిసి నిరసన తీయజేసి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ...వారికి ఇస్తున్న వెయ్యి రూపాయల వేతనంతో ఎలా కుటుంబం గడుస్తుందని కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్ డి ఓ, ఎం ఆర్ ఓ కార్యాలయాలలో పనిచేస్తున్న స్వీపర్స్ తల్లి దండ్రులు చేసిన పనిని వారసత్వంగా గత నలభై సంవత్సరాలుగా పనిచేస్తూనే ఉన్న వారికి కనీస వేతనం లేదని కేవలం 1000 నుండి 1500 రూపాయలు మాత్రమే ఇస్తూ అదికూడా ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు వారి సర్వీస్ ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కనీస వేతనం కనీసం 18 వేల రూపాయలు ఇవ్వాలనీ జిల్లా కలెక్టర్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ,జిల్లా నాయకులు లక్ష్మి, పారిజాత,భాగ్యమ్మ,నర్సమ్మ,మల్లేష్,చంద్రకళ, వసంత,రాములమ్మ , మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు యూసుఫ్‌కు ఘన సన్మానం



రాజాపేట,డిసెంబర్23(నిజంచెపుతాం) తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఆదివారం ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుస్వీకరించిన ఏబీ న్యూస్ జిల్లా స్టాపర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ యూసుఫ్ ను సోమవారం రాజపేట మండల కేంద్రంలో రాజాపేటల బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగరాజు,చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి



తుర్కపల్లి, డిసెంబర్23(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ కు చెందిన గుండెబోయిన భార్గవి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు. ఈనెల 19వ తేదీన ఆలేరు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బాలబాలికల జూనియర్ కబడ్డీ సెలెక్షన్లో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా నుండి ఈ నెల 23,24,25 తేదీల్లో మేడ్చల్ జిల్లా శామీర్పేట మండలంలో జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం



రాజాపేట,డిసెంబర్ 23(నిజంచెపుతాం) తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఆదివారం జాతీయ ఉత్తమ అవార్డుస్వీకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ను సోమవారం రాజపేట మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ మీస వెంకటేశం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట కురమ అధ్యక్షుడు వస్పరి సుధాకర్,బొందుగుల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# దాసరి స్వప్న కుటుంబానికి ఆర్థిక సహాయం



## - బీజేపీ నేతల పరామర్శ

మిర్యాలగూడ డిసెంబర్ 23 (నిజం న్యూస్) మిర్యాలగూడ, 35వ వార్డు గాంధీనగర్ లో దాసరి స్వప్న గారి నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో ఇల్లు పూర్తిగా దగ్ధమై, కుటుంబ సభ్యులు కనీస అవసరాల కోసం కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పట్టణ కార్యదర్శి శివ, సభ్యత్వ నమోత్రాము కంచుకొమ్ముల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు మూలా రాజిరెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, శక్తి కేంద్ర ఇన్చార్జి పాత కోటి సైదులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని దాసరి స్వప్న గారిని పరామర్శించారు. హనుమంత్ రెడ్డి గారు దాసరి స్వప్న కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందించి, భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సంఘటన బాధిత కుటుంబాన్ని తీవ్ర మనోభావానికి గురిచేసింది. పార్టీ తరపున వారికి భరోసా ఇవ్వడంతో పాటు భవిష్యత్తులో సహాయం అందిస్తామని ఆశ్వాసించారు.


# మాజీ సర్పంచ్ ప్రభుత్వ భూమి ఆక్రమ పట్టా పై కలెక్టర్ కి ఫిర్యాదు

సూర్యాపేట కలెక్టరేట్ డిసెంబర్ 23 నిజం చెపుతాం: పెన్ పహాడ్ మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామ రెవెన్యూ పరిధిలో న్యూ బంజర హిల్స్ తండా కు చెందిన ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్ 76 సర్వే నెంబర్147 సర్వే నెంబర్లలో మాజీ సర్పంచ్ తురక భద్రయ్య తండ్రి వీరయ్య, తూరక జానమ్మ భర్త భద్రయ్య, ఇరువురి పేర్లపై 8 ఎకరాల 15 కుంటలు భూమి అక్రమంగా పట్టా చేసుకున్నాడని సోమవారం సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గిరిజన రైతులు ఫిర్యాదు చేసినారు ఈ సందర్భంగా న్యూ బంజర హిల్స్ తండా మాజీ సర్పంచ్ ధారావత్ బిక్షం నాయక్ మాట్లాడుతూ న్యూ బంజర హిల్స్ తండాకు చెందిన గిరిజన రైతులు తాత తండ్రుల నుంచి ఇట్టి భూమిలో పశువులను మేపుతూ జీవనం గడుపుతున్నారని అన్నారు 2018 - 19 గత ప్రభుత్వం భూముల రికార్డుల సవరణ సమయంలో తన పలుకుబడిని ఉపయోగించి మాజీ సర్పంచ్ తురక భద్రయ్య ప్రభుత్వ భూమిని పట్టా చేసుకోవడం జరిగిందని గతంలో ఇట్టి ప్రభుత్వ భూమిని న్యూ బంజర హిల్స్ తండా గ్రామపంచాయతీ నుండి వార్డు నెంబర్లు సర్పంచు గోదాముల నిర్మాణం కొరకు తీర్మానం చేసి సివిల్ సప్లై అధికారులకు పంపడం జరిగిందని ఆయన అన్నారు భూమి అక్రమంగా పట్టా చేసుకున్న వారి పేర్లను తొలగించాలని ఆయన కోరినారు అక్రమంగా భూమి పట్టా చేసుకున్న వారిపై



తేది:

శ్రీయుత గౌరవనీయులైన సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా!

అయ్యా,

విషయము:- పెన్‌పహాడ్ మండలం, దూపహాడ్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు.76 & 147 లో గల ప్రభుత్వ భూమిని మాజీ సర్పంచ్ 8-15 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేయించుకొని అక్రమించుకుంటున్నాడు కావున అతని పట్టా రద్దు చేయుట గురించి.

పై విషయానుసారము తమరికి తెలియజేయుచున్నది ఏమనగా. పెన్‌పహాడ్ మండలం, న్యూ బంజార హిల్స్ తండ గిరిజన ప్రజలమైన మాకు మా తాత ముత్తాతల కాలం నుండి నేటి వరకు గిరిజనలకు ప్రధాన ఆదాయవనరు పశుపోషణ మాత్రమే ఆ పశుపోషణకు అధారమైనటువంటి సర్వే నెంబరు.76 లో గల ప్రభుత్వ భూమిలో మా యొక్క మేకలు, గొర్రెలు, ఆవులు మేపుకుంటు జీవనం కొనగిస్తున్నాము. అదే మాకు బ్రతుకు తెరువు కానీ దూపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ తుర్క భద్రయ్య తండ్రి: వీరయ్య (కులం: బి.సి) అను ఇతను తన సర్పంచ్ పదవీ కాలంలో అక్రమంగా ప్రభుత్వ భూమిని అతని పేరు మీద య.2-20 గుంటల అతని భార్య తుర్క జానమ్మ భర్త: భద్రయ్య పేరు మీద య.4-20 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేయించుకోని గతంలో మరియు మహాత్మ గాంధీ ఉపాధి హామి పథకంలో భాగముగా ప్రభుత్వం నాటిన చెట్లను తొలగించి బండ రాళ్లను తీసి చదును చేసుకుంటున్నారు. అలాగే సర్వే నెంబరు.147 లో గల ప్రభుత్వ భూమిని కూడా అక్రమంగా అతని పేరు మీద య.1-15 గుంటలు పట్టా చేయించుకున్నాడు. కావున అతని పేరు మీద మరియు అతని భార్య పేరు మీద ఉన్న అక్రమ పట్టాలను రద్దు చేసి ఆ భూమి మీదనే బ్రతుకుతున్నా గిరిజన ప్రజలకు సరైన న్యాయం చేయగలరని మనవి.

ఇట్లు
తమ విధేయులు

న్యూ బంజార హిల్స్
గ్రామ గిరిజన ప్రజలు

23 DEC 2024
సూర్యాపేట

D. రవిందర్
E. పెంటు
D. బూషు
8897097117

ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వా అధికారుల ను కోరినా%శీ% అన్నారు ఈ కార్యక్రమంలో దారావత్ బిక్షం, ధారావత్ వెంకన్న, లూనావత్ వెంకన్న, ధారావత్ అంజి, లావూరి వెంకన్న, ఇస్లావత్ వెంకన్న, ధారావతు హుస్సేన్, ధారావతు సక్కు, పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 23(నిజం చెపుతాం) పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల పాముకాటు కారణంగా మరణించిన అంగడి కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటానని పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి భరోసాని కల్పిస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిత్ర రవీందర్,మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్,మండల ఉపాధ్యక్షులు మల్ల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు,మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్,రేగు బాలరాజు,దూడల శ్రీనివాస్,నాంపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచారు. చిన్నారులు వివిధ వేషధారణంగా వచ్చి అందర్నీ అల్లరించారు. సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అందరి పట్ల ప్రేమ దయ స్నేహభావాలు కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమాల్లో డీన్ ప్రేమ్ సాగర్, ప్రియాంక, ఇంచార్జ్ సంధ్య, ఉపాధ్యాయులు మమత, నందిని, లక్ష్మీ, సునీత, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రపంచ ప్రజలందరికీ రక్షకుడు.. యేసు ఒక్కడే

### - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



తుంగతుర్తి డిసెంబర్ 23 నిజం చెపుతాం ప్రపంచ ప్రజలందరికీ రక్షకుడు యేసు ప్రభు అని, ప్రజల పాపాల కోసం శిలువైన దేవుడని ఎమ్మెల్యే సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రేమ విందు కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. యేసు జన్మదినాన్ని క్రిస్మస్ గా ప్రపంచ ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆనందాలతో జరుపుకుంటారని అన్నారు. క్రిస్మస్ దినములలో క్రైస్తవ సోదరీ సోదరీమణులు మిత్రులతో తమ ప్రేమను రాగాలు పంచుకొని ఆనందంగా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వ మతాలు ఒక్కటేనని చాటి చెబుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రేమ విందు కార్యక్రమాన్ని నియోజకవర్గ క్రైస్తవ సోదరీ సోదరులకు పంచారు. అనంతరం ఎమ్మెల్యే మైనార్టీ గురుకుల పాఠశాలలో తనిఖీ చేసి, రికార్డును పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థులతో మమేకమై ఉన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేష్ కుమార్ సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్రావు మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు డానియల్, చంద్రశేఖర్ మిట్ట గడపల పురుషోత్తం స్వామి దాస్ యాదవ్ పరంజ్యోతి సుధీర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ రామకృష్ణ విషయం ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలో ప్రైవేట్ హాస్పిటల్లో అంకమ్మకి గర్భసంచి ఆపరేషన్ కి రక్తం అవసరం కాగా పేషెంట్ బాధితులు డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కి ఫోన్ చేయటంతో వెంటనే స్పందించి రక్తం ఇప్పించడం జరిగింది రక్తం ఇచ్చిన దాత ఉప్పల రామకృష్ణసుతారి మేస్త్రి శివాలయం బజార్ కి చెందిన రామకృష్ణ ట్రస్ట్ తరఫున ఇప్పటికి 9 వ సారి %దీ% పాజిటివ్ రక్తం ఇవ్వటం డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున రామకృష్ణ కి ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు దగ్గుపాటి బాబురావు తెలియజేశారు

# రైతన్న ప్రకృతి మీద ప్రభుత్వాల మీద భారమేసి జీవిస్తుండ్రు

### - కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి

హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల దేశానికి అన్నం పెట్టే అన్నదాతల జీవితాలకు భరోసా లేకుండా పోయే పరిస్థితి దాపురించిందని మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి వాపోయారు రైతు దినోత్సవం (రైతు దివాస్) సందర్భంగా హుజూర్నగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశాన్ని రక్షించే జవాన్లకు ఎంత ప్రాముఖ్యత ఉందో దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని అందుకే జై జవాన్ జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావనిలో వినిపిస్తుందని గుర్తు చేశారు దేశానికి వెన్నుముక రైతులే అని కాబట్టి రైతు కుటుంబం నుంచి వచ్చిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ రైతాంగానికి చేసిన సేవలకు గుర్తుగా వారి జన్మదినమైన డిసెంబర్ 23న యావత్ భారతదేశం రైతు దినోత్సవంగా జరుపుకుంటుందన్నారు చరణ్ సింగ్ పోరాట ఫలితంగా దేశంలో జమిందార్ వ్యవస్థ రద్దయి కౌలుదారు చట్టం అమల్లోకి వచ్చింది అని రైతులకు బ్యాంకులు రుణాలు ఇచ్చే విధానం కూడా ప్రవేశపెట్టబడిందని పేర్కొన్నారు రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించింది చౌదరి చరణ్ సింగ్ తర్వాత ఉద్యమ నేత తెలంగాణ



తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రే అని అన్నారు అందుకే రైతుల కోసం 24 గంటల కరెంటు రైతుబంధు రైతు బీమా భూమిశిస్తూ రద్దు రైతుల ట్రాక్టర్ల పై టాక్సీ రద్దు రైతుల పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయడం వంటి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలకు నాంది పలికారన్నారు అందుకే మాజీ ప్రధానిచౌదరి చరణ్ సింగ్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బ ా ం ద ,  ు వ ు ల ు గ ా కీర్తించబడుతున్నారన్నారు

# విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుంది

### - లైన్స్ క్లబ్ ఆర్సి గుడిపూడి వెంకటేశ్వరరావు

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 23 నిజం చెపుతాంవిద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుందని లైన్స్ క్లబ్ ఆర్సి గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు సూర్యాపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు న్యాయవాదిగా రాణించడం సంతోషంగా ఉందని అన్నారు. ఆ గ్రామ ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో ప్రస్తుతం విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి అందజేసినట్లు గతంలో ఎన్నారై దాతర సహకారంతో తుంగతుర్తి నాగారం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో తుంగతుర్తి పాఠశాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లైన్స్ క్లబ్ నెంబరు నల్లగొండ జిల్లా వాసి క్రీడా సామాగ్రి దాత రేపాల మదన్మోహన్ మాట్లాడుతూ నేటి వరకు తాను సుమారు 90 పాఠశాలకు ఆయన క్రీడా సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి ఉన్నప్పుడే మంచి మార్కులతో మంచి ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవితంలో విజయం వచ్చేంతవరకు పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు సమాజంలో ప్రతి ఒక్కరు ఏదో విధంగా ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సహదేవ్, లైన్స్ క్లబ్ చైర్మన్ రమణారెడ్డి లక్ష్మీ కాంత్ రెడ్డి అశోక్ రెడ్డి పిచ్చయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు



హుజూర్ నగర్ ప్రతినిధి డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో రామానుజన్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు గణిత నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు రామానుజం నెంబర్ ఆకారంలో ఉండి అలరించారు. కార్యక్రమాలలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, డీన్ ప్రేమ్ సాగర్, సీ బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రైమరీ ఇంచార్జ్ నాగ కన్య, గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్, ఉమామహేశ్వరి, విజయ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ 31,000 రూపాయలచెక్కుల పంపిణీ..

### - బాధితులకు చెక్కులుపంపిణీ చేసినమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతంవెంకటరెడ్డి .

నేరేడుచర్ల న్యూస్ 23:( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ. కోన లక్ష్మమ్మ 15 వేల రూపాయలు, కోనభిక్షమయ్య కు 16 వేల రూపాయలు సోమవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులుపంపిణీ చేసినారు . బాధితులకుఅనారోగ్యం నిమిత్తం వైద్య ఖర్చుల అందజేశారు . తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదుల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డిచెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు పారేపల్లి సత్యనారాయణ డీలర్ పాండయ్య మామిడి వెంకటేశ్వర్లు కర్ణం రామ నరసయ్య బక్కయ్య గూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు సుంకరి నాగరాజు కోన శ్రవణ్ కోన వెంకన్న కర్ణ వినోద్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ లో చేరండి సంపూర్ణ విద్యార్థులుగా మారండి



హుజూర్ నగర్ 23 నిజం చెపుతాం న్యూస్ ఎస్ఎఫ్ఐ లో చేరండి సంపూర్ణ విద్యార్థులుగా మారండి ఎస్ఎఫ్ఐ సోమవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో 1970లో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేటికీ 504 సంవత్సరాలు పూర్తి చేసుకుని అనేక విద్యార్థి ఉద్యమం నడిపిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ సంఘం అధ్యయనం పోరాటం అనే లక్ష్యంతో విద్యార్థులకు ముందు ఉంటుంది. ఎక్కడైతే విద్యార్థులు ఉంటే అక్కడ ఎస్ఎఫ్ఐ ఉంటుంది ఎక్కడైతే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉంటే అక్కడ విద్యార్థులు ఉంటూ విద్యార్థుల కోసం సమస్యల పోరాటం చేస్తున్న సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉంది. కాబట్టి ఇక్కడ ప్రభుత్వ కళాశాలలో ఉన్న విద్యార్థులు సంపూర్ణంగా స్వతంత్రంగా ఎస్ఎఫ్ఐ లో చేరడం జరిగింది ఇక్కడ ఉన్న స్థానిక సమస్యలపై ఎస్ఎఫ్ఐ సంఘం డిమాండ్ చేసిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఏం రాజు రాజేష్ ప్రదీప్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం...

### - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం.

నేరేడుచర్ల డిసెంబర్ 23 (నిజం చెపుతాం న్యూస్):లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల పట్టణంలోజాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు .రైతులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు దొండపాటినరేందర్ రెడ్డి, కొనతంవెంకట్ రెడ్డి, , పిన్నపు రెడ్డి. నారాయణరెడ్డి, కాసాని శీను, తురక వెంకటేశ్వర్లు, వనపట్ల వెంకన్న, శ్రీనివాస్ వెన్న.పుల్లారెడ్డి, లంజపల్లి.వెంకటేశ్వర్లు, పోలేపల్లి నర్సిరెడ్డి లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



లయన్స్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి ట్రెజరరీ లయన్ క్లబ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డఆది వరాహా లక్ష్మీ నరసింహ స్వామికి ఇత్తడి దివిటీలను సమర్పించారు



హుజూర్ నగర్ డిసెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ కీర్తిశేషులు ముడుంబై పురుషోత్తమాచార్యుల జ్ఞాపకార్థం" వారి ధర్మపత్ని ముడుంబై లక్ష్మి. శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామివారి దేవాలయానికి రెండు ఇత్తడి దివిటీలను సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య. టిపిరిశెట్టి హరీష్ కుమార్. మెరుగ కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు. ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. ఆలయ సిబ్బంది. మరియు భక్తులు పాల్గొన్నారు,

## హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ, డిసెంబర్ 23 (నిజం చెపుతాం) కోదాడ స్థానిక హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో సోమవారం నాడు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండ్ ఆర్. సువర్ణబాబు మాట్లాడుతూ. యేసు క్రీస్తు జన్మదినం విశిష్టతను ఆయన చూపించిన ప్రేమ శాంతి మార్గాలను తెలియజేస్తూ విద్యార్థులు చిన్నతనం నుంచే వాటిని పాటించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నృత్య నాటకా ప్రదర్శన తొ అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ డి. సైదులు యాదవ్, డైరెక్టర్ లు జి. నందకిశోర్, జి. సింధు, కె. చంద్రశేఖర్, టి.అంజయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సానిటరీ ఇన్స్పెక్టర్ పై చర్యకు డిమాండ్...

**- సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తించిన.**
**- మున్సిపల్ సమావేశంలో సిబ్బంది వినతి.**



మహబూబా బాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్23,( నిజం న్యూస్ )మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళ కాంట్రాక్ట్ స్వీపర్ వర్కర్స్ పై అనుచితంగా ప్రవర్తిస్తున్న శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజేష్ పై తక్షణం చర్య తీసుకోవాలని సిబ్బంది ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న కు వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశం సందర్భంగా సోమవారం నాడు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, సిఐటియు పట్టణ నాయకులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది దండు హేలేంద్ర, సుజాత, మంజుల, నిర్మల, ఆవుల వీరన్న అధికారులకు వివరించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్ మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దూషిస్తున్నాడని అతన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రాజేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ కాదని అతను కేవలం జూనియర్ అసిస్టెంట్ అయి ఉండి ఇన్చార్జిగా ఈ పని చేస్తున్నాడని తెలిపారు. అతని ప్రవర్తన పట్ల గతంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో అతను మరింత వేధింపులను పెంచాడని వారు తెలిపారు. తక్షణం అతన్ని సానిటరీ ఇన్స్పెక్టర్గా తగ్గించి ఆఫీస్ పనికి కేటాయించి తమకు న్యాయం చేయాలని మున్సిపల్ సిబ్బంది కోరారు.

# రామన్నగూడెం ఇళ్ల స్థలాలు లబ్ధిదారులకు పంపిణీ చేయాలి




**- గునిగంటి రాజన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,( నిజం న్యూస్)కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా, కలెక్టరు వినతి పత్రం ఇచ్చారు. ఇళ్ల స్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న డిమాండ్, నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో గత 1998 ప్రభుత్వ హాయంలో ఇళ్ల స్థలాలు లేని పేదల కోసం ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది 60 మంది ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు ప్రభుత్వపరంగా పట్టలు ఇచ్చి కాగితాలకే పరిమితం చేసి ఆ భూమిని పంపిణీ చేయడంలో రెవెన్యూ అధికారులు పూర్తి విఫలం చెందారని ఏ ప్రభుత్వం పరిపాలనకు వచ్చిన లబ్ధిదారులను మభ్యపెట్టి వారి వారి పబ్బం గడుపు కోవటం కోసం పాలకులు మోసం చేస్తున్నారని గత అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు తమ గోడును వెళ్ళబోసుకున్న ఆ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి ధోరణి అవలంబించారని అన్నారు ఇళ్లస్థలాల భూమి ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి నా స్థానిక రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే భూ అక్రమన చేసిన వ్యక్తిని రెవెన్యూ అధికారులు తక్షణమే తొలగించాలని ఆ భూమిని తాసిల్దారు కార్యాలయం నుంచి పొందిన పట్ట కాగితం కలిగిన ప్రతి ఒక్కరికి పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, నాయకులు బాబు గౌడ్, లబ్ధిదారులు నరసయ్య, మైసరాములు, బండి సోమయ్య, సైదమ్మ ,జయమ్మ, ప్రభాకరు ,పద్మ ,వెంకటయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి



**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,( నిజం న్యూస్)ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (31) మందికి రూపాయలు 95,61,860/- లక్షలు.,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 05, మందికి రూపాయలు - 15,89,506/- లక్షలు, మొత్తం 1,11,51,366/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (36) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పి.ఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారాజిల్లాలోనియువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలన్నారు.యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా నాయక్, ఎస్సి,ఈడి శ్రీనివాస్, ఎ.టి.ఓ సత్యనారాయణ, ఆర్.టి.ఓ సాయి చరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అధికారులు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు

**- ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి**
**- కల్పించినమంత్రి సీతక్క**



ఏటూరునాగారం (ములుగు) నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఈ నెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్లో క్రిస్మస్ పండగ ఉత్సవాలను నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాల వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. దేశంలో ప్రపంచంలో విశ్వశాంతి కోసం ఏసుక్రీస్తు ప్రార్థనలు చేశారని, ఆయన ప్రార్థన ద్వారా శాంతి నెలకొందని తెలిపారు. దేశానికి ప్రధానమంత్రిగా కొనసాగిన మన రాష్ట్ర తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు సైతం ఏసుక్రీస్తును కొనియాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడడంలో అనేక చర్యలు



తీసుకున్నారని, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనే ప్రతి ఒక్కరు నచ్చిన జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. పుట్టుక మన చేతిలో లేదని గిట్టుక మాత్రం మన చేతులను ఉందని, ప్రతి ఒక్కరు తమ ఇష్ట దైవాన్ని పూజించే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. హిందువులు భగవద్గీత, క్రిష్టియన్ లు బైబిల్, ముస్లింలు ఖురాన్ లో పేర్కొన్న అంశాలను పాటిస్తారని, వారి వారి మతాలను గౌరవిస్తూ ముందుకు పోతున్న ప్రతి వ్యక్తి అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో ముందుకు సాగుతూ సంక్షేమ ఫలాలను చేపడుతూ అన్ని మతాల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందోనని, రానున్న సంవత్సరంలో జరగనున్న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. ఎవరి విశ్వాసం వారికి ఉంటుందని ప్రతి ఒక్కరు తమ విశ్వాసాలను కాపాడుతూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ముందుకు సాగాలని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తున్న వారు తమ పిల్లలను చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లే విధంగా అవగాహన కల్పించాలనిఅన్నారు. జిల్లాలోని తాడ్వాయి మండలంలో పురాతన శిలువలను వెలుగులోకి తేవడానికి కృషి చేస్తానని, పాస్టర్లకు గౌరవ వేతనం అందించే విధంగా చొరవ చూపడంతో పాటు చర్చి నిర్మాణాలకు సహకరిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ , మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, తాహసిల్దార్ విజయభాస్కర్, పాస్టర్లు సుదర్శన్ రావు, రవి ఐజయ్య, బి. పాల్, అశోక్ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలి...

**- దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదనీ, దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలనీ, దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని, దివ్యాంగులు సాదారణ వ్యక్తులకంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులు అన్నారు. వారు దృష్టి పెడితే సాధించనిది ఏదీ లేదని కొనియాడారు. దివ్యాంగులు గొప్ప త్యాగ గుణం కలవారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారి అభివృద్ధికోరకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలని, వాళ్ళ కాళ్లపై వారు నిలబడేలా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఒక ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, బైక్ లు, లాప్ టాప్ లు, వినికిడి యంత్రాలు వంటి వివిధ ఉపకరణాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అలింకో సంస్థ ద్వారా దాదాపు 63 లక్షల రూపాయల విలువచేసే సహాయ పరికరాలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని, వారికి కేటాయించిన కోటా ప్రకారం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను మరియు సహకారాన్ని అందిపుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని వారి ఎదుగుదలకు సహకరించాల్సిన భాధ్యత సమాజం లో అందరిపైనా ఉందని అన్నారు. దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా స్థాయిలో దివ్యాంగులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో దివ్యాంగుల సంక్షేమానికి అన్నివిధాలుగా తన సహకారం ఉంటుందని అన్నారు. దివ్యాంగులపై సమాజంలో ఇప్పటికీ కొంత చిన్న చూపు ఉందని, ప్రతీ ఒక్కరూ భాధ్యతగా వారితో ప్రేమగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క దివ్యాంగుల క్రీడల్లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రాణించిన విజేతలను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం



కోసం కృషి చేస్తున్న ఆయా సంఘాల జిల్లా, రాష్ట్ర స్థాయి భాద్యులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, డి డ బ్లు ఓ శిరీష, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, సంఘం రాష్ట్ర మరియు జిల్లా భాద్యులు పూజారి మాణిక్యం, జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, ఓంకార్, సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం రమాదేవి, సిబ్బంది, కోఆర్డినేటర్ నరేష్, సిబ్బంది, సఖి కేంద్రం లావణ్య మరియు సిబ్బంది, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, మరియు జిల్లాలోని దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు...

**-ఇంటి నిర్మాణ నమూనకు భూమి పూజ.**
**-ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

బయ్యారం:డిసెంబర్. 23.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని అర్హులైన వారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని అధికారుల పర్యవేక్షణ మేరకు ఇందిరమ్మ ఇల్లు వస్థాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.సోమవారం బయ్యారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణ నమూనా కు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమి పూజ చేసి,శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పేదలు,బడుగు ,బలహీన వర్గాల వారు ఇంటి నిర్మాణం కోసం 70,80 గజాల స్థలం ఉండాలని అన్నారు.ఇంటి నిర్మాణమునకు నోచుకోని వారు, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల రూపాయలతో నాలుగు విడతలుగా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, ప్రభుత్వనికి చెడ్డ పేరు రాకుండా హౌసింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి



పొందాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో రామచంద్రాపురం రోడ్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులనుంచి సాధక బాధకాలను తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో సుమారుగా పదివేల బస్తాలు కాంటాలు నిర్వహించిన గన్ని బస్తాలను సంబంధిత జిల్లా అధికారులు మిల్లర్లకు ఆర్ఓఆర్ ఇచ్చి జాప్యం లేకుండా,ధాన్యం తరలించాలని,లేని ఎడల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో ధాన్యం డంపు చేయాలని సూచించారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫోన్ ద్వారా ఆదేశించారు.దీనితో అధికారులు తక్షణమే ధాన్యం తరలించేందుకు ఏర్పాటు చేస్తామని,జిల్లా జేసి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.అనంతరం,గంధంపల్లి గ్రామంలో డాక్టరేట్ పొందిన కల్పనా దేవిని కలిసి అభినందించారు. అదే విధంగా మృతుడు ఈసం రవి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ రాజయ్య,ఏఈలు జగదీష్, లాల్ సాబ్, మండల తహసీల్దార్ బి. విజయ ,ఎంపీడీవో విజయలక్ష్మి,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి భూక్యా ప్రవీణ్ నాయక్, చెరుకుపల్లి నాగమణి,వెంకటవతి,గణేష్,మంగిలాల్, శ్రీనివాస్,ఉపేందర్,రవి, బాబా,మండా నాగరాజు,మండలంలోని గ్రామ పంచాయతీ ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ సర్పంచులు తదిరులు పాల్గొన్నారు.

# డఫ్ఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**- రైతన్నకు సమాజంలో సముచిత స్థానం దక్కాలి**
**- పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్ మరియు ప్రిన్సిపల్ జుబేదా ఖాన్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 23(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణంలోని మల్లంపెల్లి రోడ్డుమార్గంలో ఉన్నా డఫ్ఫోడిల్స్ హైస్కూల్లో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు రైతుల వేషధారణలో విద్యార్థులు రైతుల కష్టాన్నీ వ్యవసాయం యొక్క గొప్పతనాన్ని వివరించే ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు తమ వినయాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినోత్సవమే జాతీయ రైతు దినోత్సవం అన్నారు. దేశంలో రైతుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అదేవిధంగా రైతాంగానికి మంచి రోజులు రావాలి, సమాజంలో రైతులకు సముచిత స్థానం దక్కాలన్నారు. విద్యార్థులు కూడా భవిష్యత్తులో రైతాంగాన్ని వృత్తిగా ఎంచుకొని వ్యవసాయంలో భారత్ ను అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జుబేధా ఖాన్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి...

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు - బొడ్డు స్మరణ, కుమ్మరి రాజు**




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 23: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమ్మెకు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరఫున పూర్తి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరణ మరియు కుమ్మరి రాజు మాట్లాడుతూ..ఎస్ఎస్ఏ జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మాట్లాడడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించి కాంట్రాక్టు ఉద్యోగులందరూ సమ్మెకు దిగడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కేజీబీవీ హాస్టల్స్ లో ఉండే విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరేషన్ చేయాలి, విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారు దాదాపు 18 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా 19600 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని, వారు మా దృష్టికి తీసుకోవడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి అదేవిధంగా, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వాళ్లలో చాలామంది పాఠశాల విద్య యొక్క మెరుగు కోసం, నైపుణ్యాలు అందిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాంతోపాటు మాలో చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు ఉన్నారు అన్నారు. మా యొక్క స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యాశాఖ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వాళ్లు 10 సంవత్సరాల పైనే కొందరు 20 సంవత్సరాలకు కూడా చేసిన వాళ్ళు ఉన్నారు. తక్షణమే వారిని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరిగింది. విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు అన్నారు. అదేవిధంగా అప్పటివరకు వారిని పే స్కేల్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా 2023 ఆగస్టు సెప్టెంబర్ నెలలో సమ్మె చేస్తున్నప్పుడు అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి గారు రెగ్యులర్ చేయడం ఆయన అప్పటివరకు పేస్కల్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 2023 ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలలో 29 రోజుల పాటు సమ్మె చేసిన క్రమంలో వరంగల్ పోయిన సంవత్సరం ఇలాగే ధర్నా నిర్వహించడం జరిగింది. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారు నిర్వహిస్తున్న ధర్నా పాయింట్ వద్దకు వచ్చి జీవో ఇచ్చి సమస్యలను పరిష్కరించవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో సచివాలయంకి పిలిచి, ఈ డిమాండ్ నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. అయినప్పటికీ ప్రభుత్వం, వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు హామీ నెరవేరలేదని అన్నారు. కావున తక్షణమే వారికి ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతికి సంబంధించి దీనికి సంబంధించి జిల్లాస్థాయిలో, అదేవిధంగా మండల స్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో పాఠశాల స్థాయిలో కేజీబీవీ మరియు యూఆర్ఎస్ స్థాయిలలో పనిచేసే ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు, వారికి కనీస వేతనాలు పెంచాలి అని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా అందులో పని చేస్తున్నటువంటి వారు స్వీపర్సు కావచ్చు, స్కావెంజర్స్ కావచ్చు, వారికి ఇచ్చే నెలవారి జీతం కూడా తక్కువే అయినప్పటికీ వారు పనిచేస్తున్నారు. తక్షణమే వీరికి సంబంధించి జీతాలు పెంచాలి వీరిని రెగ్యులర్ చేయాలి. విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్స్.. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు మరియు ఆరోగ్య భీమా 20 లక్షల సౌకర్యం కల్పించాలి. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వం మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజీని కల్పించాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రిఎంగేజ్ విధానాన్ని తీసివేయాలి. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించకుండా, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ వెంటనే రెగ్యులర్ చేసి వారి వేతనాలు పెంచాలి. దాంతోపాటు వారి డిమాండ్స్ ని కూడా పరిష్కరించాలి. లేని యెడల పెద్ద ఎత్తున వారితో కలిసి నిరసనలు ర్యాలీలు చేపడతామని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐగా జిల్లా కమిటీ పక్షాన వారికి సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగింది. ఈ సమస్యలను అన్నింటిని పరిష్కరించకుండా ఉంటే వారికి మద్దతుగా వస్తామని, ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# భారత కమ్యూనిస్ట్ పార్టీ శతాబ్దిఉత్సవాలు



చెన్నరావుపేట రిపోర్టర్ డిసెంబర్ 23(నిజం చెపుతాము ) అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ 1926 సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన స్థాపించబడింది నేటికి 100 సంవత్సరాలు ప్రవేశిస్తుంది స్వాతంత్ర ఉద్యమంలో పార్టీ కీలకం పలు పాలుపంచుకుంది 1946 సంవత్సరం జులై 4వ తేదీన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సుమారు 2297 రోజులు సాగింది 4000 మంది కమ్యూనిస్టు వీరుల బలిదానం జరిగింది రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మొగుదుం మొహిద్దిన్ రామ్ రెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల కమలాదేవి లా న్యాయకత్వం ఉద్యమం జరిగింది 1951 వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన తెలంగాణ సాయుధ పోరాట విరమణ జరిగింది పుచ్చలపల్లి సుందరయ్య చంద్ర రాజేశ్వర్ రావు బసవ పున్నయ్య ప్రకటనలతో ఉద్యమ విరమణ జరిగింది ఈ పోరాటంలో భూస్వాముల యొక్క లక్షలాది ఎకరాలు భూమి పేద ప్రజలకు పంచడం అయినది అప్పుడు నుండి ఇప్పటివరకు పేదల పక్షాన పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆవిరిభవమైన దినోత్సవం డిసెంబర్ 26 రోజున జెండా ఆవిష్కరణ సిపిఐ కార్యాలయం చెన్నారావుపేట యందు జరుగును కావున రైతులు రైతు కార్మికులు మేధావులు పార్టీ అభిమానులు తప్పక పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని సిపిఐ చెన్నరావుపేట మండల ప్రధాన కార్యదర్శి పత్తి అనంత రెడ్డి కోరారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ...

బయ్యారం:డిసెంబర్. 23.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలోని కేజీవీబీ, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని నామాలపాడు లో ఉన్న ఈఎంఆర్ఎస్, లను సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వసతి గృహల లోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, స్టడీ రూమ్స్, స్టోర్ రూమ్స్, పరిసరాలను పరిశీలించారు,డైట్ మెనూ ప్రకారము నాణ్యమైన, రుచికరమైన, భోజనం అందించాలని,పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య వైద్యం అందించాలని సూచించారు, వసతి గృహాలలో రాత్రి సమయాలలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని డోర్లకు మేష్ సిద్ధం చేయాలని, టాయిలెట్స్ కిచెన్ షెడ్స్, ఎప్పటికప్పుడు సానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని కోరారు, అన్ని వసతి గృహాలలోని విద్యార్థిని, విద్యార్థులకు భోజనం వైద్యం లలో నిర్లక్ష్యం వాయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని సబ్సిడీల ద్వారా క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు, రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తల చేత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు,కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్ బి.విజయ , ఎంపీడీవో విజయలక్ష్మి, సంబంధిత అధికారులు ఉన్నారు.



# పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ...

**- జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు,హాస్పిటల్లోని డయాలసిస్ కేంద్రం, ఫార్మసీ, ఇన్ పేషంట్ల వార్డ్స్ , సాధారణ వార్డులను తిరుగుతూ చికిత్స పొందుతున్న పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు, అత్యవసర పరిస్థితులలో వచ్చే ప్రతి ఒక్కరికి వైద్య చికిత్సలు అందించాలని, పేషెంట్స్ వారినిఆప్యాయతగా చూసుకోవాలని, వైద్య పరీక్షలు వెంట వెంటనే నిర్వహించి చికిత్సలు చేయాలన్నారు, ఆస్పత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను తనిఖీ చేశారు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు, నాణ్యమైన ఆహార పదార్థాలనుఅందించాలన్నారుఆస్పత్రిలోని పెండింగ్ లో ఉన్న విస్తరణ, అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు,హాస్పటల్లో డాక్టర్స్, వైద్య సిబ్బంది, నిత్యం అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని సూచించారు,కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గఫార్, సిబ్బంది ఉన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ప్రభుత్వం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలి...

**- అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.బాల్యం. రవి, బరిగేల. ఉపేందర్...**

బయ్యారం :డిసెంబర్. 23.(నిజం చెపుతాం) బయ్యారం మండల కేంద్రంలో రామగుండాల, కోటగడ్డ ప్రధాన రహదారి కూడలి లో ఉన్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద బయ్యారం మండల అంబేద్కర్ యువజన సంఘం, అధ్యక్ష కార్యదర్శులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెరుకుపల్లినరసయ్య నాగమణి, దాసరి శ్రీధర్,బాల్యం రవిల అధ్యక్షతన ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ,బయ్యారంమండల కార్యదర్శి బరిగెల ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని,డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసి నందున కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను వెంటనే కేంద్ర ప్రభుత్వం వెంటనే భర్త రఫ్ చేయాలి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో భాగంగా రిజర్వేషన్ ఫలాలను అంది పుచ్చుకొని,ఎంపీ,కేంద్రహెూంమంత్రి అయిన అమిత్ షాఅనుచిత వ్యాఖ్యలు చేసిననందున అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా అంబేద్కర్ కు క్షమాపణలు చెబితే సరిపోదని అంబేద్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం చేసి కాళ్ల మీద పడి క్షమాపణలు కోరాలని ఆయన అన్నారు కావున వ్యాపార వాణిజ్య వర్గాలు, కుల సంఘాలు,యువజన సంఘాలు,మహిళా సంఘాలు, డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ వాదాన్ని అనుసరించే వివిధ సంఘాలు, యువజన విద్యార్థి మహిళా సంఘాలు పార్టీలకతీతంగా వివిధ పార్టీలు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఈ అనుచిత వ్యాఖ్యలు ఖండించాలని వారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బయ్యారం మండల అంబేద్కర్ యువజన సంఘం మండల కార్యదర్శికాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్,బయ్యారం సొసైటీ సింగిల్ విండో డైరెక్టర్ చెరుకుపల్లి నరసయ్య నాగమణిఅంబేద్కర్ యువజన సంఘ మండల అధ్యక్షులు బాల్యం రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు దాసరిశ్రీధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, కందిపాటినాగయ్య, ఎస్ కేమైబుఅంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు కందిపాటి నాగరాజు, ఒగ్గుఉదయ్, గుండెపాక సారయ్య,గుండబాక సుమన్, పోతురాజు మన్మధరావు, బాల్యం



నవజ్యోత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు డిసెంబర్ 23(నిజం చెప్పు) అంగన్వాడి సేవలను బాలింతలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఎసిడిపిఓ ఇందిరా కోరారు. సోమవారం తొర్రూరు పట్టణంలోని ఎరుకల కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ లో అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడి టీచర్ శైలజ (రజిత), బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలి

**- ఎం. పి. డి. వో. శ్రీవాణి**




చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 23(నిజం చెపుతాము ) జల్లి గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు బ్యాంక్ లావాదేవీల పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలి. ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని జల్లి గ్రామ ప్రజలకు కల్పించిన శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇలాంటి కార్యక్రమాలను మా మండలంలో మరిన్ని గ్రామాలలో నిర్వహించి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అనంతరం యు. బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ అఫ్ ఎఫ్డి /ఆర్డి అకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం చెన్నారావుపేట ఎస్. బి. ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వీరన్న, సి. సి. మంజూల మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి. ఓ.లు సుజాత, అనిత, లక్ష్మి, సి. ఎ. లు పూజశ్రీ, నాగ జ్యోతి, తిరుపతి సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణం బోర్డు సరె.. గేటుకు తాళం వేసుడేంది




తొర్రూర్ డిసెంబర్ 23(నిజం చెప్పుతాం) గత ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో గ్రామాల్లో, పట్టణ కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.. అందులో భాగంగా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని ప్రభుత్వ హైస్కూల్ లో పురపాలక సంఘం ఆద్వర్యంలో లక్షల రూపాయల ఖర్చు చేసినట్లు బిల్లులు పెట్టుకొని క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సిన కనీస వసతులు దేవుడెరుగు కనీసం ఆడుకోవడానికి కూడా వీలు లేకుండా హైస్కూల్ హెచ్ఎం గేటుకు తాళం వేసుకొని వెల్లడం పట్ల క్రీడాకారులు మండిపడుతున్నారు. గత కొంత కాలంగా హెచ్ఎం ను రెక్వెస్ట్ చేస్తున్నా గేటుకు తాళం వేయడం వేయడమేనంటూ.. స్కూల్ మైదానంలో మీకేం పని అంటున్నాడని ఆరోపిస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి క్రీడాకారులకు ఆడుకోవడానికి వీలుగా గేట్ తాళం తీయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు,అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల వారోత్సవాలలో భాగంగా చైతన్య సదస్సు..

**- వినియోగదారుల న్యాయ పాలనకు వర్చువల్ విచారణ మరియు డిజిటల్ సౌలభ్యం**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)జాతీయ వినియోగదారుల దినోత్సవం వారోత్సవాల లో భాగంగా హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ రెడ్ క్రాస్ భవనంలో రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ శాఖ మరియు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో) ఆధ్వర్యంలో వినియోగదారుల చైతన్య సదస్సు "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం " అనే అంశంపై జరిగినది ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ సంఘాల ప్రతినిధులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, గురించి దాని వల్ల ప్రయోజనం ఏ విధంగా చేకూరుతుందన విషయాన్ని వివరంగా వివరిస్తూ తాము సాధించిన విజయాల గురించి, మరియు వినియోగదారులకు ఏ విధంగా ప్రయోజనం చేకూర్చాము ఈ విషయాలను వివరంగా వివరిస్తూ ప్రస్తుతం వివని వీధిలో వినియోగదారుడు ఏవిధంగా మోసపోతున్నాడు కల్తీలు, తూనికలు కొలతల్లో, మోసాలు ఆన్లైన్ మోసాలు ఆర్థిక నేరాలు, మోసపూరిత



ప్రకటనలు నా నాటికి పెరిగిపోవడం వీటిని అన్నిటిని నియంత్రించేటువంటి చట్టాలు ఉన్నప్పటికీ వినియోగదారులకు చట్టాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల నానాటికి మోసపోవడం జరుగుతుంది వినియోగదారులను చైతన్య పరచడం ప్రభుత్వం యొక్క బాధ్యత, కానీ ప్రభుత్వాలు బాధ్యత వహించకపోవడం శోచనీయం, అందుకు వినియోగదారులు చైతన్యవంతులు కావలసినటువంటి అవసరం ఎంతైనా ఉంది, ప్రతి గ్రామంలో వినియోగదారుల సంఘాలు ఏర్పడవలసినటువంటి అవసరం ఎంతైనా ఉంది,భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ వినియోగదారుల చైతన్యం కోసం, సమస్యల పరిష్కారం కోసం, చట్టాల రూపకల్పన చేయడం జరిగింది, ఆ చట్టాలను వినియోగదారులు తెలుసుకొని లబ్ది పొందే అవకాశం ఉంది అదే " వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం " అనే విషయాలను తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియ వివరించారు మరియు ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ శాఖ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి.రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య కార్యదర్శి ఏలే. వెంకటేశ్వర్లు, క్యాట్కో ఉపాధ్యక్షులు డి.గోపాల్ నారాయణ.క్యాట్కో సంయుక్త కార్యదర్శి కెప్టెన్.విజయ్ కుమార్.రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే.విశ్వధర్ రాజుగారు, క్యాట్కో మహిళా కార్యదర్శి శిల్పా రెడ్డి.సీసీఐ జాతీయ సంయుక్త కార్యదర్శి ఎ.శివ పార్వతి. క్యాట్కో కార్యవర్గ సభ్యులు నజీర్ భాషా.రమేష్ బాబు.కాళిదాసు.మరియు సి.సి.ఐ సభ్యులు కొమ్ము వెంకటేష్. ప్రతాపరెడ్డి. ఆర్.అరవింద్ రెడ్డి. బంకల రవీందర్. రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు హాజరు కావడం జరిగింది తదనంతరం వినియోగదారుల ఉద్యమంలో పనిచేసినటువంటి నాయకులను శాలువాలతో సత్కరించుకోవడం జరిగినది.

# ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞశాలి దివంగత నేత పీవీ నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది పీవీ నరసింహారావు దేశానికి ఆయన చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకున్నారు సంస్కరణలతో సంక్షోభ కళాని జయించి దేశాన్ని ముందుకు నడిపించిన పాలన సమర్థులు పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఆయన అమలు చేసిన సంస్కరణలు దేశగతిని మార్చాయి కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు సామర్థ్యాన్ని గుర్తించి దేశ ప్రధానమంత్రిగా నియమించింది అలాంటి గొప్ప నాయకుని వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణంఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి జూపల్లికి మంచి చెయ్యాలనే ఆలోచన లేదు

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.తన స్వగృహంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కె.సి.ఆర్ ది.అని అన్నారు.90శాతం పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసిన 10శాతం పూర్తి చేయలేని అసమర్థత ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని దుయ్యబట్టారు.సాగునీరు కోసం,రైతు రుణమాఫీ కోసం,రైతు భరోసా కోసం రైతులు పడుతున్న కష్టాలు కళ్ళకు కట్టినట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వివరించారు.యాసంగి సీజన్ లో ఉమ్మడి పాలమూర్ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు ఎలా ఇవ్వాలన్నదే నీటి పారుదల శాఖ మంత్రి బాధ్యత తీసుకుని నీళ్లు ఎన్ని ఉన్నాయి ఎంత స్టోరేజ్ ఉంది అని రైతులకు ముందే తెలిపాలని అన్నారు.రికార్డ్ స్థాయిలో వర్షాలు పడ్డాయి 35 రోజులు పాటు ఏడతెరిపిలేని వర్షాలుపడి పై నుండి వరద రావడం వల్ల చాలా దాదాపు 25,30టి ఎం సిల నీళ్ళు సముద్రం పాలు అయినాయి.నీళ్లు ఎలా ఒడిసి పట్టుకోవాలి తెలియదు ఏరిగేషన్ బోర్డ్ సమావేశం పెట్టకుండా ఒక డిప్యుటీ తో ప్రకటన ఇప్పిస్తారు జూరాల లో నీళ్ల లేవు కాబట్టి యాసంగికి నీళ్ళు ఇవ్వలేమని, రామన్ పాడు వరకు మాత్రమే నీళ్లు ఇస్తామనీ చెబుతున్నారు.జూరాల నుండి కొడనగల్ కు ఎత్తిపోతల పథకం వెస్ట్ అని ఆలోచన రహితం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కె సి ఆర్ మొదలు పెట్టిన పని నుండి నీళ్లు ఇస్తే పేరు వస్తుందని పట్టుదల అవసరం లేదు ప్రజల పక్షాన ఆలోచన చేయండి అని అన్నారు.కె.సి.ఆర్ అంచనా ప్రకారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా బీమా ద్వారా 2 లక్షలు, కోయిల సాగర్ ద్వారా 40 వేలు కొడంగల్ లిఫ్ట్ కాకుండా 6 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇవ్వొచ్చు అని అన్నారు.ప్రభుత్వ అసమర్థవల్ల ఇ వరద నీళ్లు లేకపోతే యాసంగి కి నీళ్లు ఉండవు అని విమర్శించారు.పక్క నియోజకవర్గం లో ఫోటోలు పెట్టుకునే సంబరం తప్ప జూపల్లికి ప్రజలకు మంచి ఆలోచన చేయాలన్న ఆలోచన లేదు అని అన్నారు.ఉత్తమ్ కుమార్ ఉత్తిత్తి మాటలు... గతంలో జూపల్లియే చెప్పాడు 1984 నుండి 2004 కల్వకుర్తి పథకం మీద కేవలం 12 కోట్లు ఖర్చు పెట్టారు అని బి ఆర్ ఎస్ లో ఉన్నప్పుడు 100 సార్లు మాట్లాడారు.కె.సి.ఆర్, హరీష్ రావు వల్లనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీళ్లు ఇచ్చారాని ఎన్నో సార్లు చెప్పావు. కానీ ఇప్పుడు బి ఆర్





ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని ఇస్తే రాజీనామా చేస్తావు అన్నారు కదా రాజీనామా మీ విజ్ఞత కు వదిలిపెడుతున్నాం అని అన్నారు.బి అర్ ఎస్ పార్టీలో ఉండి మంత్రి పదవులు అనుభవించినప్పుడు తెలియదా అప్పుడు ఎందుకు రాజీనామా చేయలేక పోయావు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి వెళ్లి మంత్రి పదవి వచ్చిన తరువాత ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు అని చెప్పడానికి సిగ్గు అనిపిస్తలేదా... అని ఘాటుగా విమర్శించారు.2016 లో అప్పటి నీటి పారుదల శాఖమంత్రి హరీష్ రావు వచ్చినప్పుడు అప్పటి మంత్రి జూపల్లి మాట్లాడిన వీడియో గౌరవ నిరంజన్ రెడ్డి చూయించారు. గత ప్రభుత్వం హయాంలో పాలమూర్ పంటలకు నీళ్లు అందిచలేకపోవడం వల్ల పంటలు పండక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.20 ఏండ్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న మీరు కాంగ్రెస్ లో ఉంటే పని జరిగినట్లు లేకపోతే వేరే పార్టీ లో ఉంటే పనులు కానట్లు మాట్లాడడం అంటే కొంచెమైన ఇంగితం ఉండాలి కదా.....అని అన్నారు.జొన్నలగడ్డ రిజర్వాయర్ వద్ద అప్పటి మంత్రి జూపల్లి మీడియా సమావేశంలో మాట్లాడిన వీడియోతో అది గత పాలకులు నీళ్లు ఇవ్వలేదు అని ప్రస్తుతం చెబుతున్నారు కదా,గత ప్రభుత్వంలో మంత్రిగా వెలగబెట్టిన మీరు అసమర్తులు అన్నట్లా అని ఎద్దేవా చేశారు.కల్వకుర్తి ఎత్తిపోతుల పథకం లో ఇ2014 కన్నా ముందు కేవలం 4 టి ఎం సి లు ఇచ్చారని అదే కె సి ఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంవత్సరంకు 40 టి ఎం సి ల నీళ్లను ఎత్తిపోయడం జరిగింది. రికార్డ్ ఉంటుంది. ఒక్క ఎకరాకు నీళ్లు బి అర్ ఎస్ ప్రభుత్వం ఇస్తే తాను రాజీనామా చేస్తానని చెప్పారు మేము రాజీనామా చేయమని చెప్పము మీకు సిగ్గు అనిపిస్తే మీరు రాజీనామా చేయండి..రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం... పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు ఎంత మేలు చేసాము అన్నది ముఖ్యం...మంత్రి గా నీవు ఉన్నప్పుడు నేను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఉండి అందరు కలికి కదా పని చేసి నీళ్లు ఇచ్చాము కదా పార్టీ మారితే నిజాలు అబద్ధాలు మాట్లాడితే ఎలా...కల్వకుర్తి ఎత్తిపోతుల పథకం లో వనపర్తి నియోజకవర్గం లేదు అయిన ఒప్పించి నీళ్ళు తెచ్చామని అన్నారు.గొంతులు తెగిన పరవాలేదు అని తెలంగాణ కోసం కొట్లాడినం అని చోట మోట నాయకులు తో మాట్లాడితే ఎక్కడ ఎవరు బెదరారు అని అన్నారు. కె ఎల్ ఐ కింద అదనపు రిజర్వాయర్ మీద దృష్టి పెట్టండి, పాలమూర్ రంగారెడ్డి ను నీటి పారుదల శాఖ మంత్రి సందర్శించకుండా ఎదో మాట్లాడుతారు.12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఒక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ఎందులో ఉన్నాడో తెలియని ఎమ్మెల్యే లు అందరు కలిసి పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతుల పథకం టన్నెల్, రిజర్వాయర్ లను పరిశీలన చేయండి ఎం చేస్తే ప్రజలకు నీళ్లు ఎలా అందించాలో ఆలోచన చేయకుండా నీళ్లు అడిగితే బట్టలు ఉడగొడుతాం అంటారు పాలన చేస్తున్నారా లేక రౌడీ ఇజం చేస్తున్నారా అని ప్రశ్నించారు.రాష్ట్ర ఆదాయం ఎంత అప్పు ఎంత అని వనరులు ఎట్లా పెంచుకోవాలని చూసుకున్నాక ఎన్నికల హామీలు ఇవ్వాలి నోటికి వచ్చినట్లు హామీలు ఇవ్వకూడదని హితవు పలికారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహకంగా మెడల్స్ ను బహుకరించిన- ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డా. ఆరిఫుద్దీన్

**- చదువు తో పాటుగా క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి.**

**- క్రీడలు శారీరక %న%దృఢత్వానికి, మానసిక ప్రశాంతత కు దోహద పడతాయి.**



కల్వకుర్తి ప్రతినిధి సిద్దిక్ డిసెంబర్ 23 ( నిజం చెపుతాం ):కల్వకుర్తి పట్టణంలో మొదటి సారిగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలల్లో 33 జిల్లాల నుండి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఈ పోటీలల్లో పాల్గొన్న ప్రతిఒక్క క్రీడాకారునికి, ఫిజికల్ డైరెక్టర్లకు, టెక్నికల్ స్టాఫ్ కు, భారత్ స్కౌట్ గైడ్స్, ఎన్ సీసీ బృందానికి ప్రోత్సాహకంగా మెడల్స్ ను అందజేసి అభినందనలు తెలిపారు.భవిష్యత్ లో జాతీయ స్థాయి పోటీలను నిర్వహిచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్బగా మొదటి సారి రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ వారికి, ప్రభుత్వానికి, అధికారులకు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరు న కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్బంగా పలువురు డా. ఆరిఫుద్దీన్ ను అభినందించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ నేడు తలకొండపల్లి మండల కేంద్రము లోని దేవకి గార్డెన్లో తలకొండపల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.మండలంలోని మొత్తం 78 మంది లబ్ధిదారులకు గాను ?7809048/- రూపాయలు అక్షరాల 78 లక్షల 9 వేల 48 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ కాన్నటువంటి అర్హులైన రైతులకు రుణమాఫీ తప్పక చేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నరసింహ ముదిరాజ్ , వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పీసీసీ సభ్యులు ఐల శ్రీనివాస్ గౌడ్, పీసీసీ కిసాన్ సెల్ కార్యదర్శి డి మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ లక్ష్మీ దేవి రఘు రాములు,,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది



# ఆహార కల్తీలపై అవగాహన సదస్సు



**- కన్స్యూమర్, క్యాట్కో స్టేట్ వైస్ చైర్మన్ డి. గోపాల్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 23 (నిజం చెపుతాం)వినియోగదారుల జాతీయ దినోత్సవ సందర్భంగా చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలోని అంధకళాశాలలో అంద విద్యార్థులకు వినియోగదారుల చట్టం 20019 కల్తీ మోసాలపై అందవిద్యార్థులకు స్పర్శ జ్ఞానం ద్వారా పాలు వాసన ద్వారా అవగాహన కలిగించడం జరిగింది ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కాన్సర్ ఆక్టివిస్ట్ కొమ్ము వెంకటేష్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్స్యూమర్ ఫోరం క్యాట్కో స్టేట్ వై చైర్మన్ డి.గోపాల్ స్పర్శ వాసన ద్వారా అంద విద్యార్థులకు కల్తీ వస్తువులపై అవగాహన కల్పించడం జరిగింది రాష్ట్రంలోమొదటిగా అందుల కళాశాలలో నిర్వర్తిద్దడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని ఆ విద్యార్థులు కలిసిఅవగాహన కల్పించడం భగవంతుని కృప వల్ల ఈ కార్యక్రమాన్ని నిర్మించడం జరిగిందని గోపాల్ తెలియజేశారు ధన్యవాదములు

# స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,గైడ్స్ పంపిణీ



బోనకల్: డిసెంబర్ 23. నిజం చెపుతాం: స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రావినూతల జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ గైడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... మానవతా విలువలతో విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ డాక్టర్ చల్ల కోటయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణని పరిరక్షించాలని కోరారు, ఎంఇఓ పుల్లయ్య మాట్లాడుతూ.. స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ప్యాడ్స్ ,గైడ్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసుకు , సెక్రటరీ చల్ల కోటయ్య లకు పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి .రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు ( ఎన్.వి.), జి .రవి, మహేష్,జ్యోతి,ప్రమీల,కుమారి,మంగతాయారు,లిడియా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భవాణి భక్తుల విరుముళ్ళు...





చర్ల డిసెంబర్ 23 (నిజం న్యూస్ ) మండల కేంద్రంలో ఘనంగా భవాని భక్తుల విరుముళ్ళ సందడి నెలకొంది 41 రోజు భవాని అమ్మవారి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని ఆఖరి రోజు మేల తాళాల నడుమ ఊరేగింపుగా బయలుదేరి విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో విరుముళ్ళు సమర్పించేందుకు బయలుదేరారు. బయలుదేరారు భక్తులను సాగ నింపేందుకు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎర్రజెండా ఒడిలో ఈడబోయిన మల్సూర్

**- దశ దినకర్మ కు ఘనంగా నివాళులర్పించిన ఎర్రసైన్యం**
**- సి ఐ టీ యు మండల కమిటీ వశపంగు వీరన్న, గ్రామ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,**



తిరుమలాయపాలెం డిసెంబర్ 23 నిజం చెప్పుతాం న్యూస్ తిరుమలాయపాలెం మండలంలో జూపెడ గ్రామ పంచాయతీ నందు అనారోగ్య కారణాలతో మృతి చెందిన తాపీ మేస్త్రి ఈడబోయిన మల్సూర్ దశదినకర్మలకు సిఐటియు తిరుమలాయపాలెం మండల కమిటీ నిరుపేదల కోసం మనం ఎంచుకున్న ఆశయాల కోసం సిపిఎం మనకి ఎప్పుడూ తోడుగా ఉంటుంది, ఆదార్య పడొద్దు , కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరు మనల్ని పట్టించుకోనప్పుడు మనకు తోడుగా సిపిఎం నాయకులు ఎర్రజెండా మోసిన కార్యకర్తలను సిపిఎం ముఖ్య నాయకులు మనకి ఎప్పుడూ అండగా తోడుగా మనతో కలిసి మెలిసి సంఘటనకు వస్తే ఏ జెండా నాయకులు మనకు తోడుగా ఉండరు, మన కుటుంబంతో కలిసి పోయేది, మన ఎర్ర జెండా వాళ్లే మాత్రమే సోమవారం నాడు జూపెడ గ్రామంలో ఈడ బోయిన మల్సూర్ కు ఘనంగా నివాళు లర్పించారు, మరియు వారి కుటుంబానికి ఓదార్పునిచ్చారు,ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జూపెడ గ్రామ సర్పంచ్ నందిపాటి వెంకన్న,ఎస్కే మల్సూర్, లలిలి పెల్లి శ్రీరాములు,ఎలక రమేష్, మట్టె మధు,మట్టె రాంబాబు, ఎస్కే ఫకీర,సిద్దుల వెంకన్న, సిపిఎం గ్రామ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# బచ్చోడు గ్రామంలో ప్రతి వారంతపు సంత ప్రజలకు అనుకూలంగా సంతను ఏర్పాటు చేయాలి

**- తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన**
**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు,**
**- సిపిఎం నాయకులు తాటీ కొండ అనంత చారి**

తిరుమలాయపాలెం డిసెంబర్ 23 నిజం చెప్పుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో బచ్చోడు గ్రామం చుట్టూ పది గ్రామాలకు సెంటర్ గా ఉన్నందున గ్రామ అభివృద్ధి కోసం వారంతపు సంత అంగడి నిర్వహించాలని మండల రెవెన్యూ తహసిల్దార్ పివి రామకృష్ణ కి, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కి సిలార్ సాహెబ్ కి,




బచ్చోడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నిఖిల్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగినది. మండల అధికారులు వెంటనే స్పందించి బచ్చోడు గ్రామంలో ప్రతి బుధవారం సంత నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సంతకు వచ్చే వ్యాపారులు కు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. నూతన సంవత్సరం 2025 జనవరి ఒకటి తారీఖున బుధవారం నాడు బచ్చోడు గ్రామంలో సంతను ప్రారంభిస్తామని అన్నారు.ఈ సంతలో కూరగాయలు, పశువులు, మేకలు, గొర్రెలు, చేపలు, బట్టల దుకాణాలు ఇతర వ్యాపారాలు జరుగుతాయని ప్రజలందరూ బచ్చోడు గ్రామంలో జరిగే సంతకు ప్రజలు విరివిగా రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. సిపిఎం నాయకులు తాటికొండ అనంత చారి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కుల యాదగిరి, సిపిఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# 80 లక్షల ఖర్చుతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమలు

**- ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పర్యటన లో భాగంగా ఈరోజు కూనవరం పంచాయతీ లో సీసీ రోడ్లు ఏడు : 7 సైడు కాలువలు : 11 ట్రావెల్ రోడ్లు :4 80 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఏమాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా ఇచ్చిన మాట ప్రకారం గా అనేక సంక్షేమ కార్యక్రమాలను మన ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు రానున్న పంచాయితీ ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి రానున్న రోజులు మన కూనవరం పంచాయితీని మరింత అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు ఇచ్చిన మాట ప్రకారం రోడ్లు, డ్రైనేజీలు, గ్రావెల్ రోడ్డు, వేపిస్తున్న ఎమ్మెల్యే పాయంకి కూనవరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు .. ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తాజా మాజీ ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల - హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 23 (నిజం చెపుతాం)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పర్యటనలో భాగంగా ఎల్చి రెడ్డిపల్లి ఐలాపురం గ్రామపంచాయితీ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల %ధ% హాస్టల్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం హాస్టల్ న్ని క్షుణ్ణంగా పరిశీలించారు హాస్టల్లోని రికార్డులు పరిశీలించి విద్యార్థులు తినే వంటకాలను పరిశీలించారు అనంతరం హాస్టల్ వార్డెన్ మరియు వంట మాస్టర్ తో మాట్లాడి రుచికరమైన భోజనాలను విద్యార్థులకు వండి పెట్టాలన్నారు అనంతరం హాస్టల్లోని మంచినీటి సదుపాయాన్ని మరియు హాస్టల్ రూములను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు పెద్దపీట వేసిందని ఈ మధ్యలోనే రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల కొరకు కొత్త మెన్యు నీ ప్రారంభించిందని విద్యార్థులు పోషక ఆహారాలు తింటూ మంచి విద్యను పొంది మంచి ఉద్యోగాలు సాధించి దేశానికి మీ కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు హాస్టల్ వార్డెన్స్ విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుఈ యొక్క కార్యక్రమానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మాకు న్యాయం చేయండి సారు అంటూ ఎమ్మార్వో ఆఫీస్ ముందట బాధితుల రైతులు ధర్న

**- ఎమ్మార్వో హామీ ఇవ్వడంతో ధర్నా విరమించుకున్న బాధితులైన రైతులు**
**- బాధిత రైతులకు హద్దులు చూపి న్యాయం చేయాలి**
**- ఓబీసీ బిజెపి జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్**

ఊర్కొండ న్యూస్ 2(3 నిజం చెపు తం ) నాగర్కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట బాధిత రైతులకు హద్దులు చూపి న్యాయం చేయాలని, అని ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ పేర్కొన్నారు.మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ శివారులో 186 సర్వెనంబర్ లో సంవత్సరాల గడిచినా భూమి సరిహద్దులు చూపించడం లేదని సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో బాధిత రైతులు ధర్నా నిర్వహించారు.ఓబీసీ మొర్చ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ మద్దతు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైనటువంటి అట్టడుగు వర్గాలకు చెందిన రైతులకు జీవనోపాధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ఊరుకొండ పేట శివారులోని సర్వే నెంబర్ 186 లో సుమారుగా 109 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నది. నిరుపేదలుగా గుర్తించిన 13 మంది రైతులకు జీవనోపాధి కోసం అప్పటి ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసింది.అట్టి భూమిని పట్టాలుగా ఇచ్చిన సుమారు 60 ఎకరాల భూమిని ప్రొసీడింగ్ ద్వారా పంపిణి చేశారు. పట్టాలు అందుకున్న రైతులు కొన్ని సంవత్సరాలుగా తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన నేటివరకు ఆ భూములను సర్వే నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ సర్వే నెంబర్లు రైతులకు ఇచ్చినటువంటి భూమిని సర్వే నిర్వహించి హద్దులతో కూడిన భూమిని బాధిత రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బాధిత రైతులతో కలిసి శాంతియుతంగా ఉద్యమం చెపాడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు అంజి,ఖాజా, విజేందర్, రఫీయొద్దీన్, బొందయ్యా గౌడ్, శ్రీను,హరీష్,ప్రవీణ్, లక్ష్మమ్మ, బాలయ్య,హుస్సేన్, యాదయ్య, మన్సుర్ తదితరులు పాల్గొన్నారు.



# మేలు జాతి పశు సంపద పెంచాలి

**- గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి**



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ డిసెంబర్ 23(నిజం చెపుతాం )రైతులు తమ పశువులలో ఎద లక్షణాలను సకాలంలో గుర్తించి కృత్రిమ గర్భదారణ టీకాలు వేయించుకొని మేలుజాతి పశు సంపదను పెంచుకోవాలని గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాగన్ పల్లి గ్రామంలో జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో పున రుత్పత్తి కి యోగ్యమైన పశువుల గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వాటికి తాగిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు పాడి పశువుల పోషణ. లింగ నిర్ధారిత వీర్యం గురుంచి అవగాహనా కల్పించారు. మరియు కృత్రిమ గర్భ దారణ ధ్వార జన్మించిన మేలు జాతి దూడల ప్రదర్శన చేశారు.వాటికి నట్టల నివారణ మందులను తాపడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామపాడి రైతులు సూపర్ వైజర్ తుక్కా రెడ్డి.. వి ఏ సూర్య కాంత్. గోపాల మిత్ర రాజేందర్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో.సూపర్ వైజర్ తుక్కా రెడ్డి పశు వైద్య సహాయకులు సూర్య కాంత్.. బసవయ్య స్వామి.గోపాల మిత్రలు రాజేందర్.సుమంత్.అలీమ్. పాడి రైతులు పాల్గొన్నారు



# వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలి

**- ఎస్ఐ రేవతి.**
**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్ఐ రేవతి మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ వాహనదారులకు సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్



లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుప రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను, విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. ఆంజనేయులు, పోలీసులు,తది తరులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 ( నిజం న్యూస్)అఖిల భారత యాదవ మహాసభ నారాయణపేట జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ అధ్యక్షతన జిల్లా కమిటీని ఆదివారం అఖిల భారత జాతీయ ఉపాధ్యక్షుడు రమేష్ బాబు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట నరసయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘువీర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా కాంట్రాక్టర్ బాలప్ప, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్ ఉపాధ్యక్షులుగా శశికాంత్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్, నగేష్ యాదవ్ , రఘు యాదవ్ , కోశాధికారిగా గోపాల్ యాదవ్, కార్యదర్శులుగా అంజి యాదవ్ నరసింహ యాదవ్, హన్మంతు యాదవ్, రాము యాదవ్, మల్లేష్ యాదవ్ మరియు జిల్లా యువత అధ్యక్షునిగా రాజేష్ యాదవ్ ను ఎన్నుకున్నట్లు జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ తెలిపారు

# భారత దేశ ప్రజలకు అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలి






**- ఏఐపిసి మెంబర్ ఆఫ్ తెలంగాణ మహమ్మద్ బషీరుద్దీన్**

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ డిసెంబర్ 23 (నిజం చెపుతా%శీ% న్యూస్ ) న్యూ హాఫీజ్ పేట్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ ఆఫ్ తెలంగాణ, షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ జనరల్ సెక్రటరీ మసూరి నాగరాజు, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సయ్యద్ నవాద్ అలీ, మహమ్మద్ ఫహీమ్ ముద్దీన్, మహమ్మద్ అజార్, షైక్ చాంద్ పాషా,తదనంతరం మీడియాతో మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ అమిత్ షా చేసిన వాక్యాలకు నిరసనగా ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రావడం జరిగింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడిన మాటలు తక్షణమే వెనక్కి తీసుకొని భారత దేశ ప్రజలకు క్షమాపణ కోరాలని అన్నారు అలాగే ఒక ఉన్నతమైన పదవిలో ఉన్న అమిత్ షా ఈ రకంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు, భారతదేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాము అంటే దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు ప్రధానమంత్రి మోడీ తక్షణం స్పందించి మిత్ షాను క్యాబినెట్ నుంచి తొలగించాలని కోరుచున్నామని అన్నారు

# ట్రావెల్స్ బస్సు ఢీకొని165 గొర్లు మృత్యువాత...

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి మల్లేష్ గొర్రెలను మేపులకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి లోని అలంకార్ థియేటర్ సమీపంలో ఆదివారం గొర్రెల మంద రోడ్డుపై వెళ్తున్న సందర్భంలో మాదిన పాడు దగ్గరప్రవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుండి వస్తున్న బస్సు గొర్రెల మందపై ఎక్కించడంతో 165 గొర్లు మృత్యువాత పడ్డాయి. గొర్రెల కాపరి మల్లేష్ కు తీవ్ర గాయాలైనాయి .ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం ప్రభుత్వం మల్లేష్ కు మెరుగైన వైద్యం అందించాలని, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. చనిపోయినటువంటి గొర్లకు ప్రభుత్వం ఆర్థికంగా డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని ఆయన తెలిపారు.

# నూతన గ్రామపంచాయతీ ఏర్పాట్లు పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డికి అభినందనలు



మాడ్గుల డిసెంబర్ 23 (నిజం చెపుతాం): ప్రజా పాలనలో పరిపాలన సౌలభ్యం కొరకు నూతన గ్రామ పంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని పూర్వపు ఇర్విన్ గ్రామపంచాయతీలోని దిల్ వార్ ఖాన్ పల్లి గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుట్టు బట్టు కిషన్ రెడ్డి,నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, సూదిని కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో దిల్ వార్ ఖాన్ పల్లి గ్రామస్తులు భారీ ఎత్తున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో పార్టీలకు అతీతంగా సోమవారం కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బావాజీ శ్రీనివాస్,ఆర్కంటి పెద్ద మల్లయ్య,ఆర్కంటి కిరణ్, బావాజీ చిన్న రాములు, పగు డాల ఎల్లన్న,ఇట్టే పాపిరెడ్డి,జగిని వెంకటయ్య, ఇట్టే శ్రీనివాస్ రెడ్డి వీరితో పాటు మరికొంతమంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

## - విలేకరులతో కాంగ్రెస్ నాయకుల మాట మంతి



మాడ్గుల డిసెంబర్ 23 (నిజం చెపుతాం):భూ భారతితో అనేక ఏళ్లుగా పేరుకు పోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు మాజీ యంపిపి జంగయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శరత్ రెడ్డి,అరవింద్ గౌడ్,ముత్యం రెడ్డి,వెంకటేష్ కుర్మ లతో కలిసి వారు మాట్లాడారు.గత పాలకులు ప్రవేశపెట్టిన ధరణి రైతుల భూ సమస్యలను తీర్చకపోగా అనేక కొత్త సమస్యలు తెచ్చిపెట్టిందని విమర్శించారు.దీనితో ఏ చిన్న సమస్యలు వచ్చినా చదువు రాని రైతులు కూడ సి సి ఎల్ ఎ వరకు పరుగెత్తినా పరిష్కారం కాలేదని రైతుల భూములు ధరణి లో ఏ క్షణాన ఏమౌతాయో అయోమయానికి గురై బిక్కు బిక్కు మంటూ దిన దిన గండంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజలు కోరుకున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేసి ధరణి రద్దు చేసి రైతుల సమస్యలు తీర్చే భూ భారతిని తీసుకొచ్చిందని తద్వారా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం లభిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి,భరత్ రెడ్డి,బాలవర్ధన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి అజారుద్దీన్ అభినందనలు



శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 ( నిజం చెపుతాం ): - జూబ్లీహిల్స్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన మారమోని శ్రీశైలం యాదవ్‌కు భారత క్రికెట్ మాజీ కెప్టెన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన నేపథ్యంలో అజారుద్దీన్‌ను శ్రీశైలం యాదవ్, ఇతర కీలక నేతలు మర్యాదపూర్వకంగా కలవగా, ఘనంగా సన్మానించారు. నగరంలోనే కీలకమైన ఈ నియోజకవర్గంలో పార్టీ పరంగా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# మాభూమి మాకు ఇప్పించాలని తాహసిల్దార్ వినయ్ సాగర్ కు వినతిపత్రం



మాడ్గుల డిసెంబర్ 23 ( నిజం చెపుతాం) : మండల పరిధిలోని కలకొండ గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 210,212 లో మాకు మా తాత ముత్తాతల నుండి వచ్చిన 2 ఎకరాల భూమిని మాకు ఇప్పించాలని సోమవారం తాహసిల్దార్ వినయ్ సాగర్ కు బాధితులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వినయ్ సాగర్ కు అందజేసిన వినతిపత్రంలో ఈ భూమిపై మాకు సర్వహక్కులు ఉన్నాయని, ఈ భూమి కి సంబంధించిన పట్టాపసుపుస్తకాలు ఉన్నాయని,ఈ పట్టా పాసు పుస్తకములతో వ్యవసా యారుణాలు,రైతు బందు,పొందుతున్నాం ఇట్టి భూమి మౌంట్ క్రాఫ్ వెంచర్ లో ఉన్నట్టు మాకు అనుమానం ఉంది కాబట్టి సర్వే నిర్వహించి మా పొలానికి హద్దులు చూపించి మమ్ముల ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అమృతమ్మ, అలివేలమ్మ, కనకాచారి,వెంకటాచారి,యాదయ్య చారి వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# సీఎండీని కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 23 షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ సోమవారం హైదరాబాద్ నీ ప్రధాన కార్యాలయంలో టీజీఎస్‌పీడీసీఎల్ చైర్మన్ మరియు మెనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ముషరఫ్ అలీ ఫరూకీని కలిసి షాద్ నగర్ నియోజకవర్గంలో పలు విద్యుత్ సమస్యలపై, ఎలక్ట్రిసిటీ సిబ్బంది కొరత, నూతన సబ్‌స్టేషన్ ఏర్పాట్లపై , బడ్జెట్ కేటాయింపుల పై చర్చించారు. అతి త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని సీఎండీ, తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కాపాడుకునుటకు నిరంతరం కృషి చేస్తున్న నేరెళ్ల చెరువు గ్రామ యువకులు





## - ఆ భూమిపై పట్టు కోసం స్థానికులతో మరలా బోర్ వేసే ప్రయత్నం.. అడ్డుకున్న యువకులు

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 23 రంగారెడ్డి జిల్లా , ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల రెవెన్యూ పరిదిలో గల సర్వే నెంబర్ 228, 229 లో 4.26 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారనీ నేరెళ్ల చెరువు గ్రామ యువకులు గత కొన్ని రోజులుగా అధికారులకు వినతి పత్రాలు ఇస్తూ ఆ భూమిని కాపుడుకోవాలని నిరంతరం పోరాడుతున్నారు.. డిసెంబర్ 12 నాడు అట్టి భూమిలో బోర్ వేస్తుండగా స్థానిక తహసీల్దార్ కు ఫోన్ లో పిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం తో వారే స్వయంగా అడ్డుకుని వాహనాలను పంపించివేశారు. ఆ తరువాత డిసెంబర్ 19 నాడు స్థానిక తహసిల్దార్ ను కలసి వినతి పత్రం సమర్పించి, ఆ భూమిని కాపాడాలని కోరారు..ఆ విషయాలు మనకు తెలుసు.మరలా ఈ రోజు ఆ భూమిపై పట్టు కోసం కొంత మంది స్థానికులతో మరలా బోర్ వేసే వాహనాలను తీసుకొచ్చి బోర్ వేస్తుండగా యువకులు అడ్డుకుని ఫరూఖ్ నగర్ తహసిల్దార్ కు, ఆర్డీవో కు ఫోన్ లో పిర్యాదు చేయగా స్థానిక విఆర్ఎ వచ్చి బోర్ వేయటని నిలుపుదల చేసారు.. స్థానికేతరులు ప్రభుత్వ భూమిపై కన్న

# సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన



అంబర్పేట్ డిసెంబర్23( నిజం చెపుతాం ) అంబర్ పేట ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ లిఅంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి, సుమారుగా 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పటేల్ నగర్ లో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ నగర్ లో పలు బస్తీలలో పాదయాత్ర నిర్వహించి స్థానికంగా ఉన్నటువంటి డ్రైనేజీ,రోడ్ ప్యాచ్ వర్క్ సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులు సిబ్బందికి సమస్యను వివరించి వెంటనే నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు కావలసిన ఎస్టిమేట్ సిద్ధం చేసి పనులను ప్రారంభించాలని తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే పటేల్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో కూర్చొని కార్యకర్తలతో సమావేశమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు %వా×% తరుణ్ కుమార్ గారు,%సూజు% శ్రీగంద్,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,రమేష్,బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయక

# షీటీంపై విద్యార్థులకు అవగాహన...




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ డిసెంబర్ 23 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాన్సువాడ కు చెందిన షీ టీం విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. సెల్ ఫోన్లతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దీంతోపాటు సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ కళాబృందం ప్రధర్మనాలు ఇచ్చింది. కార్యక్రమంలో పిట్లం ఎస్సై రాజు , షీ టీం పోలీస్ సిబ్బంది అనిల్, ప్రియాంక, రవిచంద్ర గౌడ్ ,కామారెడ్డి పోలీస్ కళాబృందం సభ్యులు ప్రభాకర్, సాయిలు, రాజేందర్ పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు...





గండిపేట్, డిసెంబర్ 23 (నిజం చెపుతాం): మెహిదీపట్నం లోని సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలతో పాటు కళాశాల వార్షికోత్సవాన్ని కూడా యానిఫెస్టా పేరున వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు. సెయింట్ ఆన్స్ సంస్థల వ్యవస్థాపకురాలైన తాడిపత్రి జ్ఞానమ్మ 150 వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆమె జీవిత విశేషాలను నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెయింట్ ఆన్స్ తెలంగాణా రీజియన్ ప్రొవిన్షియల్ సిస్టర్ ఆన్ రోజ్, విశిష్ట అతిథులుగా మెహిదీపట్నం కళాశాలల కరెస్పాండెంట్ సిస్టర్ ప్రశాంతి , సెయింట్ ఆన్స్ డిగ్రీ, పిజి కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ విజయరాణి హాజరయ్యారు. గౌరవ అతిధిగా వచ్చిన గుశ్రీ ఇగ్నేషియస్ మరియశేఖర్, క్రీస్తు జయంతి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి సిస్టర్ ఆన్ రోజ్ మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ కళాశాలలు కానీ, పాఠశాలలు కానీ అత్యుత్తమ విలువలతో కూడిన విద్యనందిస్తున్నాయని, విద్యతోపాటు విద్యార్థుల మానసిక ఆనందం కోసం, వారిలో వుండే వివిధ రకాల కళానైపుణ్యాలను వెలికి తీయటానికి అనేక రకాల పోటీ కార్యక్రమాలు నిర్వహించి, అంతర్గతంగా వారిలో వున్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి ప్రయత్నిస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక, రచనా పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ పుష్పలీల మాట్లాడుతూ మా కళాశాల బాలికలు విద్యతోపాటు ఆటల్లోను, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లోను రాణించటం రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటంలో మా కళాశాల అధ్యాపకుల కృషి మరువలేనిదని తెలియచేశారు.

# రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా సీమల రమేష్ కురుమ నియామకం...



శేరిలింగంపల్లి, డిసెంబర్ 23( నిజం చెపుతాం ) :- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా సీమల రమేష్ కురుమ ను నియమిస్తూ గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయంలో నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పట్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యత ను అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ. వారి నమ్మకం మేరకు పనిచేస్తానని రమేష్ కురుమ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్, సెక్రెటరీ నరసింహ చారి, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆర్కే భూపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంబాబు, మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, టి యూ ఎఫ్. టీవీ ప్రతినిధి వెంగళ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ రంగంలో పరిశోధనాల్లో వినూత్న మార్పులు రావాలి...

గండిపేట్, డిసెంబర్ 23 (నిజం చెపుతాం): జి. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో "ఫార్మసీ రంగంలో పరిశోధనల్లో వినూత్న మార్పులు" గోవే అంశంపై ఒక రోజు సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పొ.కె.జనార్దన్ రెడ్డి ఫార్మర్ ప్రిన్సిపాల్, ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సెస్, ఫార్మర్ ఎగ్జిక్యుటివ్ కౌన్సిల్ మెంబర్, ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్, వక్తలు డా. అరవింద్ పెన్ మట్స్, అసోసియేట్ ప్రొ. ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగుళూరు, డా. పల్లు రెడ్డన్న ప్రొ. ఎమెరిటస్, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ హైద్రబాద్, వైస్ ప్రెసిడెంట్, అగ్రి- బయోటెక్ ఫోండేషన్, మాట్లాడుతూ ఔషధ పరిశోధనల్లో వినూత్న ఆవిష్కరణలను విద్యార్థులకు వివరించారు. ఫార్మసీ రంగంలో వస్తున్న వినూత్న పోకడలను విద్యార్థులు ఎప్పటికప్పుడు అవగాహన చేసుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.వివిధ ఫార్మసీ కళాశాలల విద్యార్థులు పోస్టర్స్, ఓరల్ ప్రెసెంటేషన్స్ వివిధ ఫార్మసీ విభాగాల్లో ప్రదర్శించారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఉత్తమ పోస్టర్స్ మరియు ఓరల్ ప్రెసెంటేషన్స్ కు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యకమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిద కళాశాలలకు చెందిన 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎస్ఆర్ డిజి స్కూల్ లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు




శేరిలింగంపల్లి, డిసెంబర్ 23( నిజం చెపుతాం ) : - ఎస్ఆర్ డిజి స్కూల్ జూబ్లీహిల్స్ బ్రాంచ్ లో ప్రిన్సిపాల్ చిన్ని ఆధ్వర్యంలో సోమవారం రోజు ప్రైమరీ స్కూల్ టీచర్స్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు క్రిస్మస్ పండుగ ప్రత్యేకత గురించి వివరించి, సంబరాలు జరుపకున్నారు.